మండలంలో 26 పంచాయతీలకు అవార్డులు



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని 30 పంచాయతీల్లో 26 పంచాయతీలకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ స్వశక్తి కిరణ్ పురస్కార జాతీయ అవార్డులు వచ్చినట్టు ఎంపీపీ శైలజ, జడ్పీటీసీ పైతర మీనాక్షిలు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన మునిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జాతీయ స్థాయి అవార్డులు దక్కడం గ్రామ పంచాయతీ సర్పంచ్, సెక్రటరీ, సభ్యులు చేస్తున్న పనికి నిదర్శనమన్నారు. ఇదే ఉత్సాహంతో పనిచేసి గ్రామ ప్రజల మన్నలను పొందాలన్నారు. అవార్డులు దక్కించుకున్న గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అంజనీదేవి, ఎంపీఓ అండాలమ్మ , ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట

శనివారం 25 మార్చి 2023

ముళ్లపొదల్లో పసిగుడ్డు..



నవతెలంగాణ-కల్హేర్

అప్పుడే పుట్టిన ఓ పసికందును ముళ్లపొదల్లో పడేసిన అమానవీయ ఘటన సిర్గాపూర్ ఎంపీడీఓ ఆఫీస్ సమీపంలో శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అప్పుడే పుట్టిన ఓ పసికందు(ఆడపిల్ల)ను గుర్తు తెలియని వ్యక్తులు ఎంపీడీఓ ఆఫీస్ సమీపంలోని ఓ ముళ్లపొదల్లో పడేసి వెళ్లారు. అక్కడికి దగ్గరలోనే పనికి వెళ్లే విట్టాబాయి.. ముళ్లపొదల్లో పసికందును చూసి ఆశా వర్కర్ ఆవిటి లక్ష్మికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా.. ఆమె అక్కడికి చేరుకుని పసికందును బయటికి తీసింది. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు తెలపగా.. ఎస్సై నారాయణ హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకుని.. పసికందును ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. పాప ఆరోగ్యం నిలకడగానే ఉన్నదని తెలిపారు. ఆశా వర్కర్ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



రిలయన్స్ ట్రెండ్స్ షో రూం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రిలయన్స్ ట్రెండ్స్ షో రూంను శుక్రవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంస్థలు సేవభావంతో పని చేయాలన్నారు. కాగా ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేను షోరూం నిర్వాహకులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్, మున్సిపల్ కౌన్సిలర్ స్వప్న అభిషేక్ షెట్కార్ పాల్గొన్నారు.



సర్వే చేయకుండానే జాబితా విడుదల?

నవతెలంగాణ-గజ్వేల్

డబుల్ బెడ్ రూమ్ విషయంలో సంబంధిత శాఖ అధికారులు సర్వే చేయకుండానే జాబితాలు విడుదల చేసి.. డ్రా పద్ధతిలో ఇల్లు కేటాయించడం విడ్డూరంగా ఉన్నదని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా రెండోరోజైన శుక్రవారం.. ఆర్డీవో కార్యాలయం ఎదుట బైటాయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ జాబితాలో నిజమైన పేదలకు రాకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గజ్వేల్ పట్టణంలో సర్వే చేయని వారి పేర్లతో మూడో జాబితా విడుదల అయిందని, డబల్ బెడ్ రూమ్ ఎంపికలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. ప్రస్తుతం ప్రకటించిన మూడో జాబితాలో మొదటి రెండు జాబితాలో పేర్లు లేకపోగా.. చనిపోయిన వారి పేర్లు కూడా జాబితాలో వచ్చాయని ఆరోపించారు. సొంత బిల్డింగులు ఇతర ఆస్తులు కలిగిన వారి పేర్లు జాబితాలో ఎలా వచ్చాయని అధికారులను ప్రశ్నించారు. రెక్కల కష్టం మీద ఆధారపడే అడ్డామీది కార్మికులు, ప్రైవేట్ పరిశ్రమ కార్మికులకు, ఆటో డ్రైవర్లకు, పని చేసుకొని జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళల పేర్లు లిస్ట్‌లో ఎందుకు లేవన్నారు. పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రజలను సమీకరించి కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతకుముందు గజ్వేల్ పట్టణ పేదలతో కలిసి ఆర్డిఓకు వినతి పత్రం అందజేశారు. అయితే డబుల్ బెడ్ రూమ్‌ల అంశానికి సంబంధించిన వివరాలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆర్డీఓ హామీ ఇచ్చారు.



ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నంగునూరు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక, రైతు, కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు సీఐటీయూ, అఖిలభారత రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీ, ధర్నాని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో జీపు జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ.. నేడు కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు ఈ బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల మీద విపరీతమైన భారాలు మోపుతూ, నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా బడా కార్పొరేటు లకు కట్టబెడుతూ, ప్రజల సంక్షేమాన్ని మరిచి బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. మతోన్మాద అనుకూల విధానాలను రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలన్నారు. ఈ విధానాలు ఇలానే కొనసాగితే దేశంలో కార్మికుల రైతుల ప్రజల మనుగడ సాగదన్నారు. కార్మికుల, రైతుల, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా చైతన్యం కోసం గ్రామ, గ్రామాన పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కనకయ్య, నాయకులు బాల్ రాజు, నర్సింలు, దేవవ్వ, రాజవ్వ, యాదయ్య, శ్రీనివాస్, చంద్రయ్య, రామ చంద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.



హార్టెక్స్ పరిశ్రమలో ఐఎన్‌టియూసి జెండావిష్కరణ

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం పారిశ్రామికవాడలోని హార్టెక్స్ రబ్బర్ పరిశ్రమలో ట్రేడ్ యూనియన్ ఎన్నికల సందర్భంగా ఐఎన్‌టియూసి మద్దతు దారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో బిఎంఎస్, టిఆర్‌టియూసిలకు అవకాశమిస్తే పరిశ్రమలో పనిచేస్తున్న ఏ ఒక్క కార్మికునికి కూడా ఇంక్రిమెంట్ విషయంలో కానీ,ఈపిఎఫ్ విషయంలో కానీ మరియు ఇతర కార్మిక సమస్యల విషయంలో కానీ ఎటువంటి పురోగతి లేదన్నారు. తమ ఐఎన్‌టియూసికి ఒక్కసారి అవకాశమిస్తే ప్రతీ కార్మిక సమస్యను తక్షణ కర్తవ్యంగా భావించి పరిష్కరిస్తామన్నారు. నీతి నిజాయితీగా కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తామని.. న్యాయమైన కార్మిక డిమాండ్లను పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి వినకపోతే, అందరం కలిసి పోరాడి నెరవేర్చుకుందామన్నారు. లేనియెడల తమ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ యూనియన్ పదవులకు రాజీనామాలు చేస్తామన్నారు. ఎన్నికలవేళ తమ మద్దతుదారులను ఎటువంటి ఇబ్బందులకు లోనుచేసిన భయభ్రాంతులకు గురిచేసిన సహించబోమని చట్టపరంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపల్లి, మాదారం యంపిటిసి ఆకుల భార్గవ్,బొల్లారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్, హార్టెక్స్ రబ్బర్ ఐ ఎన్ టి యూ సి నాయకులు బెహరన్ యాదవ్, అమర్నాథ్ యాదవ్, ఉమేష్ మహత్మ్యమహేష్ యాదవ్,అరుణ్ సింగ్, ఐఎన్‌టయూసి మద్దతుదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మెదక్, సంగారెడ్డిలో.. జన చైతన్య యాత్ర

- మధ్యాహ్నం మెదక్‌లో... సాయంత్రం సంగారెడ్డిలో సభలు
- మోటర్ బైక్ ర్యాలీలు...బహిరంగ సభలు
- బీఆర్ఎస్, సీపీఐ, ప్రజా, సామాజిక సంఘాల మద్దతు
- విస్తృత ప్రచారం...జనసమీకరణకు ఏర్పాట్లు
- పార్టీలకు అతీతంగా తరలిరానున్న జనం





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్ర నేడు (శనివారం) మెదక్, సంగారెడ్డి జిల్లాలో కొనసాగనుంది. నిజామాబాద్ జిల్లాలో ప్రారంభమైన యాత్ర కామారెడ్డి జిల్లా పర్యటన ముగించుకుని మెదక్ జిల్లాలోకి ప్రవేశించనుంది. మధ్యాహ్నం మెదక్‌లో సాయంత్రం సంగారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభలలో యాత్ర బృంద నాయకులు, సభ్యులు ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల్లోనూ భారీ మోటర్ బైక్‌ర్యాలీలు నిర్వహించనున్నారు. వేలాది మంది సీపీఐ(ఎం) శ్రేణులు చైతన్య యాత్ర జయప్రదం చేసేందుకు సభలకు తరలిరానున్నారు.

మెదక్‌లో యాత్ర షెడ్యూల్ ఇలా...

కామారెడ్డి జిల్లా పర్యటన ముగిశాక శనివారం ఉదయం 9 గంటలకు మెదక్ జిల్లాలోని రామాయంపేటకు యాత్ర చేరుకుంటుంది. అక్కడ మెదక్ జిల్లా సీపీఐ(ఎం) శ్రేణులు యాత్రకు భారీ ఎత్తున స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి మెదక్ వరకు భారీ మోటర్ బైక్ ర్యాలీ నిర్వహిస్తారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో బహిరంగ సభ జరగనుంది. ఈ సభలో యాత్ర బృంద నాయకులు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీతో పాటు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, టి. సాగర్ బృంద నాయకులు ఆర్.వెంకట్రాములు, ఎంవీ రమణ, ఎస్.రమా, సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం ప్రసంగిస్తారు. సభ అనంతరం కేవల్ కిషన్ భవన్‌లో మధ్యాహ్న భోజనం ముగించుకుని యాత్ర తిరిగి ప్రారంభమవుతుంది. కొల్చారం, కౌడిపల్లి మీదుగా నర్సాపూర్ చేరుకుంటుంది.

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సాగుతున్న సీపీఐ(ఎం) యాత్రకు బీఆర్ఎస్, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలతో పాటు ప్రజా, సామాజిక సంఘాలు మద్దతుగా పాల్గొననున్నాయి. ఇప్పటికే యాత్ర కోసం రెండు జిల్లాల్లోనూ విస్తృత ప్రచారం నిర్వహించారు. బైక్‌ర్యాలీ, బహిరంగ సభలకు పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మద్దతు..

మెదక్ జిల్లాలో కొనసాగనున్న సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు మెదక్ జిల్లా కేంద్ర ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

సంగారెడ్డిలో యాత్ర ఇలా...

మెదక్ జిల్లాలో యాత్ర పర్యటన ముగిశాక నర్సాపూర్ నుంచి బయలుదేరి సంగారెడ్డి జిల్లాలోని హత్నూర మండలంలోని దౌల్తాబాద్‌కు సాయంత్రం 4 గంటలకు యాత్ర చేరుకుంటుంది. అక్కడ సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి భారీ బైక్‌ర్యాలీగా యాత్ర బయలుదేరి సంగారెడ్డికి సాయంత్రం 5 గంటలకు చేరుకుంటుంది. స్థానిక అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో యాత్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు. సంగారెడ్డి సభలో మాజీ ఎమ్మెల్యే, చేనేత రాష్ట్ర చైర్మన్ చింత ప్రభాకర్, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సభలో పాల్గొని మద్దతు తెలపనున్నారు.

మెదక్‌కు వచ్చే యాత్రకు స్వాగతం పలకడంతో పాటు మద్దతు తెలిపి ప్రసంగించనున్నారు. అదే విధంగా నర్సాపూర్ కేంద్రానికి యాత్ర చేరుకోగానే స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి స్వాగతం పలికి మద్దతు తెలపనున్నారు. ఎమ్మెల్యేలతో పాటు బీఆర్ఎస్‌కు చెందిన ఇతర ప్రజా ప్రతినిధులు కూడా యాత్రకు మద్దతు తెలపనున్నారు. సీపీఐతో పాటు ఇతర ప్రజా, సామాజిక సంఘాలు కూడా యాత్రకు మద్దతు తెలపనున్నాయి.

యాత్రకు విశాల మద్దతు...

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రకు విశాల మద్దతు లభిస్తుంది. శనివారం సంగారెడ్డిలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి సీపీఐ, వివిధ ప్రజా సంఘాలు, సామాజిక సంస్థల నాయకులు హాజరయ్యారు. సీపీఐ(ఎం) చేపట్టిన యాత్రకు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ యాత్రలో పాల్గొంటామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలకు చెందిన నాయకులు బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా చేపట్టిన యాత్రకు తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, చేనేత అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ చింత ప్రభాకర్‌తో పాటు ఎమ్మెల్యేలు చంటిక్రాంతికిరణ్, మాణిక్యరావు, భూపాల్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లను సీపీఐ(ఎం) నాయకులు కలిసి మద్దతు కోరారు. యాత్రకు మద్దతు తెలపడంతో పాటు తామూ కూడా పాల్గొంటామని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ప్రకటించారు. బీజేపీ మతోన్మాదం, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ పార్టీలకు అతీతంగా యాత్రలో పాల్గొననున్నారు. మైనార్టీలు, మహిళలు, దళితులు, గిరిజనులు, యువకులు, విద్యార్థులు, కార్మికులు, రైతులు, కూలీలు, లౌకిక వాదులు, ప్రజాతంత్ర శక్తులు సీపీఐ(ఎం) యాత్రలో పాల్గొననున్నారు.

విస్తృత ఏర్పాట్లు..

మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో జరగనున్న జన చైతన్య యాత్ర జయప్రదం అయ్యేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో పోస్టర్లు అంటించారు. కరపత్రాలు పంచారు. ఫ్లెక్సీలు కట్టారు. ఎర్ర జెండాల రెపరెపలు ఎగిరేలా పట్టణమంతా కట్టారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం, కార్యదర్శి వర్గ సభ్యులు నర్సమ్మ, బాలమణి, బసవరాజు, నాగరాజు, మహేందర్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు యాత్ర ఏర్పాట్లలో ఉన్నారు. సంగారెడ్డి జిల్లాలోనూ యాత్ర విజయవంతం కోసం వారం రోజులుగా ఏర్పాట్లు, ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్, సీపీఐ పార్టీలతో పాటు ప్రజా, సామాజిక సంఘాలను కలిసి మద్దతు కోరారు. పోస్టర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేశారు. సీపీఐ(ఎం) సంగారెడ్డి పార్టీ జిల్లా గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, బీ.మల్లేశం, కె. రాజయ్య, జి.సాయిలు, రామచంద్రం, నర్సింహ్మారెడ్డితో పాటు జిల్లా కమిటీ సభ్యులు ఏర్పాట్లు, ప్రచారం, జన సమీకరణ పనుల్లో నిమగ్నమయ్యారు.

ప్రశాంత వాతావరణంలో రంజాన్ జరపాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో రంజాన్ పండగను ప్రశాంత వాతావరణంలో కలిసికట్టుగా సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్ తో కలిసి రెవెన్యూ, పంచాయ తీరాజ్, కార్మిక, మున్సిపల్ కమీషనర్లు, విద్యుత్,రెవెన్యూ తదితర శాఖల అధికారులు, మసీదు కమిటీ పెద్దలు, మైనార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం సందర్భంగా ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసి పండుగ జరుపుకునే విధంగా సహకరించాలన్నారు. మున్సిపాలిటీ, మిషన్ భగీరథ ఆధ్వర్యంలో మసీదులలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు.రంజాన్ మాసంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, గ్రామాలలో పంచాయతీ రాజ్, పట్టణంలో మున్సిపల్ శాఖ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.మసీదులు, ఈద్గాల వద్ద విద్యుత్ దీపాల ఏర్పాట్లు, మరమ్మత్తు చర్యలను పూర్తి చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు సంబంధించి పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. రెవెన్యూ డివిజన్ల పరిధిలో రంజాన్ పండుగ సందర్భంగా బట్టల పంపిణీ, ఇఫ్తార్ విందు కార్యక్రమాల నిర్వహణ సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మురుగు కాలువల పరిశుభ్రత, వాహనాల పార్కింగ్, రంజాన్ తోఫా కిట్ల పంపిణీ, త్రాగునీరు, విద్యుత్ సరఫరా సంబంధిత అంశాలపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్, మైనారిటీ సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, కార్మిక, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి, మసీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేసి క్రైమ్ రేటు తగ్గించాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

ప్రజల సమస్యలు తీర్చడానికి అధికారులు అందుబాటులో ఉండి.. క్రైమ్ రేటును తగ్గించే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించాలని.. 5S ఇంప్లిమెంటేషన్, స్టేషన్ రికార్డ్స్ ఎప్పటి కప్పుడు అప్డేట్ చేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మి స్తున్న పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, స్థానిక ఎస్ఐ చంద్రమోహన్‌లతో కలిసి శుక్రవారం ఆమె సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నామినల్ రోల్స్‌ను పరిశీలించి హెచ్ఆర్ఎంఎస్‌లో అలర్ట్ చేసిన డ్యూటీల ప్రకారం నామినల్ రోల్‌లో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నట్టు తెలిపారు. విధిని ర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని సూచించారు. ఫిర్యాది దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. ప్రతీ దరఖాస్తులను ఎఫ్ఐఆర్‌లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్‌లో తప్పకుండా ప్రతి రోజు ఎంటర్ చేయాలని ఆదేశించారు. అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు, అవార్డులు ప్రతినెలా ఇస్తున్నామన్నారు. నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ నిర్మాణ పనుల్లో భాగంగా పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, స్థానిక ఎస్ఐ చంద్రమోహన్‌లకు సూచించారు.

జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

బీజేపీ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరుగుతున్న జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యాల యంలో శుక్రవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 26, 27 సిద్దిపేటలో జరిగే బైక్ ర్యాలీలను, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ.. మతోన్మాద విధానాల అనుసరిస్తూ ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా చర్యలు చేపడుతున్నదని ఆరోపించారు. కార్మికుల రైతులు, కూలీలు, ప్రజలపై కేంద్రం మోయలేని భారాలు వేస్తున్నదన్నారు. నిత్యవసర సరుకులు ధరలు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రేట్లు పెంచారని.. గ్యాస్ సిలిండర్ రూ.400 ఉన్నదాన్ని ప్రస్తుతం రూ.1140 చేశారని మండిపడ్డారు. పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశన్నంటుతున్నాయన్నారు. స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షల జమ చేస్తామని చెప్పి నయా పైసా కూడా జమ చేయలేదన్నారు. సంపన్నులకు రాయితులు కల్పించి పేదలపై ధరల భారాన్ని వేస్తున్నదన్నారు. ఇలాంటి బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రకు ప్రజాస్వామ్యవాదులు అభ్యుదయ, సామాజిక, లౌకిక శక్తులు సంఘీభావం తెలియజేయాలన్నారు. రానున్న కాలంలో ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, సిద్దిపేట అర్బన్ కార్యదర్శి చొప్పరి రవికుమార్, సభ్యులు దాసరి ప్రశాంత్, మద్దెల అంజయ్య, వి.ప్రవీణ్, కనకయ్యనవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులను కలెక్టర్ అకౌంట్‌కు అందజేయాలి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

జిల్లాలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి పారిశ్రామికవేత్తలు కొంత సిఎస్ఆర్ నిధులను వచ్చే ఏప్రిల్ నుంచి జిల్లా కలెక్టర్ అకౌంట్‌కు అందజేయాలని కలెక్టర్ రాజర్షి షా కోరారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి పరిశ్రమల యాజమాన్యాలు, ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతీ పారిశ్రామికవేత్త తమ లాభాల్లో 2 శాతం డబ్బులను సిఎస్ఆర్ కింద సామాజిక సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నారు. జిల్లాలో ఎన్నో పరిశ్రమలు ఉన్నాయని, ఆయా పరిశ్రమలు తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధికే పరిమితం అవుతున్నాయని, అంతేగాక ముందస్తుగా జిల్లా యంత్రాంగం అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. తద్వారా ఏ కంపెనీ ఎక్కడ ఎంత నిధులు వెచ్చిస్తున్నదో తెలియకుండా పోతున్నదన్నారు. అత్యవసర కార్యక్రమాలకు నిధుల కొరత ఏర్పడుతున్నదన్నారు. సిఎస్ఆర్ నిధులు వినియోగం వల్ల ఆశించిన ఫలితాలు రావాలంటే జిల్లా కలెక్టర్ ఖాతాకు డబ్బులు జమ చేయాలని సూచించారు. అభివృద్ధి అనేది ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా అంద రికి న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం చక్కటి ప్రణాళి కతో జిల్లా అంతటా అవసరం మేరకు దశల వారీగా కార్యక్రమాలు చేపడుతుందని, అప్పుడే జిల్లా అన్ని రంగాల్లో పురోగమిస్తుందన్నారు. జిల్లాలో ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన పనులపై ఏకీకృత నివేదిక రూపొందించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టుటకు అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి కంపెనీలు 30 శాతం మేర తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు చేసిన, మరో 30 శాతం పనులను జిల్లాలో చేపట్టుటకు తగు ప్రతిపాదనలు తీసుకువస్తే అనుమతిస్తామని లేదా ఇన్నోవేటివ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మిగతా 40 శాతం నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాకు అందేజేస్తే డిపాజిట్ చేసిన మేరకు జిల్లాలో చేపట్టిన పనులపై పారదర్శకంగా వివరాలు అందిస్తామని, కలెక్టర్ పారిశ్రామికవేత్తలకు సూచించారు. బాగా పనిచేసిన కంపెనీలకు 26 జనవరి, 15 ఆగస్టున ప్రశంసాపత్రంతో సన్మానిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి, వివిధ పరిశ్ర మల యజమానులు,ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన సంగారెడ్డి డీఈవో



నవతెలంగాణ-సంగారెడ్డి

ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం నుంచి రూ.50వేలు లంచం తీసుకుంటూ సంగారెడ్డి డీఈవో (జిల్లా విద్యాధికారి) ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఏసీబీ డిఎస్పి సంగారెడ్డి రేంజ్ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఎస్‌సి సిలబస్, ఐసిఎస్‌సి మార్పుకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం డీఈఓ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణలను ఓ ప్రయివేటు పాఠశాల యాజమాన్యం కలిసింది. అప్లికేషన్ లోకల్ ఎంఈఓ నుంచి ఫైల్ ఓకే చేసి డీఈవోకు పంపించారు. అయితే అది ప్రాసెస్ చేసి పంపించాలని డీఈఓ, సీనియర్ అసిస్టెంట్‌ను కోరగా రూ.1,10,000 డిమాండ్ చేశారు. ఒకేసారి అంత ఇచ్చుకోలేమని స్కూల్ యాజమాన్యం చెప్పగా.. మొదటి విడత రూ.50,000, రెండో విడతగా రూ.60,000 ఇవ్వాల ని డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేక సదరు స్కూల్ యాజమాన్యం ఏసీబీని సంప్రదించారు. స్కూల్‌కు సంబంధించిన అప్లికేషన్స్ కావలసిన డాక్యుమెంట్స్ కరెక్ట్‌గా సబ్మిట్ చేసిన తర్వాత కూడా డబ్బుల కోసం ఆపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేసు నమోదు చేసి రూ.50 వేల కంప్లైంట్ ద్వారా రాజేష్, రామకృష్ణలకు డబ్బులు ఇస్తుం డ గా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్టు డీఎస్పీ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ వెంకట్, నగేష్, శ్రీనివాస్, రమేష్ ఈ దాడుల్లో పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రకు విశాల మద్దతు



నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్రకు విశాల మద్దతు లభిస్తున్నదని, ఇలానే ఐక్యంగా బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. జన చైతన్య యాత్రకు సంఘీభావ మద్దతుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్ అధ్యక్షతన శుక్రవారం సంగారెడ్డిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని ప్రజా, సామాజిక సంఘాల ప్రతినిధులు, వామ పక్ష పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ , ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పికొట్టేందుకు వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర, సామాజిక శక్తులు ఐక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని వక్తలు అభిప్రాయపడ్డారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ.. బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీల సంపదను పెంచారు తప్ప సామాన్య ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదన్నారు. అవినీతి బాగోతంపై సమగ్ర విచారణ జరిపేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి మోడీ ఎందుకు జంకుతున్నాడని ప్రశ్నించారు. కుంభకోణంపై నిజాలు నెగ్గు తేలిస్తే ప్రధాని మోడీ పాత్ర బట్టబయలవుతుందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తూ సామాజిక వర్గాలపై దాడులకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద వైఖరి, కార్పొరేట్ విధానాలను ఖండిస్తూ దేశ వ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటంలో భాగంగా.. సంగారెడ్డి జిల్లాకు నేడు జన చైతన్య యాత్ర వస్తున్నదన్నారు. సాయంత్రం 4గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే బహిరంగ సభకు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ నుంచి సంగారెడ్డి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, ఇమ్మయ్య, దళిత సంఘాల సీనియర్ నాయకులు నాగన్న, మానయ్య, మల్లేశం, టిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, సిపిఐ జిల్లా నాయకులు మహబూబ్ ఖాన్, గిరిజన సంఘం నాయకులు సురేష్ నాయక్, వ్యాకాస జిల్లా కార్యదర్శి ఎం నర్సింలు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పెద్దాపురం ఆశోక్ సామాజిక సంఘాల నాయకులు అందేల మొగులయ్యలు మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదం వ్యతిరేకంగా ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, సామాజిక సంఘాల నాయకులు ప్రవీణ్ సంచుల, పోట్టిగళ్ల మోహన్, బస్వారాజ్,ఎర్రారం దేవదాస్,ప్రసాద్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



నవతెలంగాణ-జోగిపేట

రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తున్నందుకు నిరసనగా అందోల్ జోగిపేట కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్క్ ఎదుట నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పైన అక్రమంగా, కుట్రపూరితంగా బిజెపి ప్రభుత్వం అనైతికంగా కేసులు నమోదుచేసి ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. దేశంలో రాబోవు రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని వారన్నారు. ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, సురేష్, శంకర్, హరికృష్ణ గౌడ్, నాయకులు వెంకటేశం, ప్రవీణ్, ప్రదీప్ గౌడ్, రామకృష్ణ, శరత్ బాబు, సతీష్, యాదయ్య మధు, భాస్కర్, ప్రభాకర్ రెడ్డి, అనిల్, అశోక్, హనుమంతు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జునుడి ఆలయంలో నీలం మధు పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఇమామ్‌నగర్‌లో ఘనంగా నిర్వహిస్తున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో బీఆర్ఎస్ నేత, చిట్కుల్ సర్పంచ్ నీలం మధుముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అంతకు ముందుగా ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మల్లన్న అందరినీ సుఖసంతోషాలలతో చూడాలని ఆకాంక్షించారు. ఈ జాతర ఉత్సవ కార్యక్రమంలో సోలక్ పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ, బిక్షపతి, శ్రీకాంత్, పెద్ద మల్లయ్య, మల్లేష్, బిక్షపతి, శ్రీను, మహేష్, జ్ఞానేశ్వర్, ప్రవీణ్, హరీశ్, అన్వేష్, ఆనంద్, వినోద్, శివ, సాయి,విజయ్, గణేష్, శ్రీశైలం,శ్రీనివాస్, మహేష్, జాతర నిర్వాహకులు, ఎస్ఎంఆర్ యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

కంగ్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 మాల్ ప్రాక్టీస్ కేసులు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలో భాగంగా కంగ్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐదుగురు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు. ఇంటర్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఇంటర్ సెకండ్ ఇయర్ ఇయర్ మ్యాథ్స్ -2బి, జువాలజీ, హిస్టరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఈ పరీక్షలకు జిల్లాలో 97.60 శాతం.. మొత్తం 12,775 మందికి గాను 12,469 మంది విద్యార్థులు హాజరయ్యారని, 306 మంది గైరాజరైనట్లు తెలిపారు. కంగ్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అయ్యాయన్నారు. డిఇసి మెంబర్లు 10 పరీక్షా కేంద్రాలను, హెచ్‌పిసి సభ్యులు 4, ఫ్లయింగ్ స్క్వాడ్స్ 8, సిట్టింగ్స్ స్క్వాడ్స్ 4 కేంద్రాలను, డిఐఈఓ ఒక కేంద్రాన్ని సందర్శించారన్నారు.



పేదింటి పెండ్లికి ఎంపీపీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని జిన్నారం గ్రామపంచాయతీ మధిర గ్రామమైన పెద్దమ్మ గూడానికి చెందిన ఎర్రంతగారి బుచ్చమ్మ కృష్ణ దంపతుల కుమారుడు జానీ వివాహానికి జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ సహకారంతో శుక్రవారం యూత్ కాంగ్రెస్ నాయకులు అనంతగిరి యాదవ్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. పేదింటిలో జరుగుతున్న పెళ్లి విషయాన్ని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే దయార్థ హృదయంతో స్పందించి సాయం అందించినట్లు కాంగ్రెస్ యువనేత అనంతగిరి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సదరు కుటుంబం కుటుంబం ఎంపీపీ రవీందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనేత అనంతగిరి యాదవ్ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు సాయికుమార్, శివ, కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



కేతకిలో కెనరా బ్యాంకు సీజీఎం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఝరాసంగం

కెనరా బ్యాంకు సీజీఎం కే హెచ్ పట్నాయక్, డీఎం సతీష్ కుమార్, ఎల్‌డిఎం గోపాల్ రెడ్డి శుక్రవారం కేతకి సంగమేశ్వర ఆలయాన్ని సందర్శించి గర్భగుడిలోని శివలింగానికి అభిషేకం, కుంకుమార్చన వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ చైర్మెన్ నీలా వెంకటేశం వారికి శాలువా, పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ముందుగా వారికి ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు శాఖను పరిశీలించారు. ఆయన వెంట కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్స్ రవికుమార్, రాఘవేంద్ర, మేనేజర్ హరీష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ సిద్ధార్థ్, జీకేపి బసన్న ఉన్నారు.



కంటి వెలుగు పేద ప్రజలకు ఓ వరం

నవతెలంగాణ-జోగిపేట

కంటి వెలుగు పేద ప్రజలకు ఓ వరం లాంటిది అని అందోల్ జోగిపేట మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు అన్నారు. శుక్రవారం 12వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కంటి చూపు సమస్యలు రాకుండా పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి ఉచితంగా అద్దాలను అందజేస్తున్నారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు దుర్గేష్, చందర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యం, లక్ష్మణ్, నాగరత్నం గౌడ్, రవీంద్ర గౌడ్, వెంకటేశం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కొండాపూర్

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మండలం ఏపీఎంకి ఐకెపి వీవోఏల సంఘం (సీఐటీయు) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఎస్. బాబురావు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 21 నుండి ఏప్రిల్ 2 వరకు ఆన్లైన్ పనులు బంద్ చేసి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. వీవోఏలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తూ.. చాలీచాలని వేతనాలలు ఇస్తున్నారన్నారు. ఏండ్ల తరబడి సెర్పులో పనిచేస్తున్నా.. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించని వైన్యం ఉందని మండిపడ్డారు. వీవోఏ లందరినీ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గౌరవ వేతనం కాదు కనీస వేతనాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పది లక్షల సాధారణ బీమా, ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి.. తమ సమస్యల్ని పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో మండలములోని వివోఏలను సమీకరించి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. వీవోఏల మండల ప్రధాన కార్యదర్శి శీను, మండల అధ్యక్షులు సంజీవులు, సహాయ కార్యదర్శి ప్రవీణ్, మధుకర్, రమేష్ తదితరులు ఉన్నారు.

భవిష్యత్ తరానికి కాలుష్యం, కల్మషం లేని వాతావరణం అందించాలి

- పూర్వ ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయొద్దు
- ఆదర్శవంతమైన అంగన్వాడీలుగా ఎదగాలి
- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ భారతి హెూలికేరి



నవతెలంగాణ-సంగారెడ్డి

అభివృద్ధికి ముఖ్యమైనది మానవ సంపదని.. మన భవిష్యత్ తరానికి మంచి విద్య, కాలుష్యం, కల్మషం లేని వాతావరణాన్ని అందించాలని అప్పుడే సుస్థిర అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ భారతి హెూలీకెరి అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అంగన్వాడీ టీచర్ల పూర్వ ప్రాథమిక విద్యా సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీ హెూళికేరి మాట్లాడుతూ.. అంగన్వాడి టీచర్లను భాగస్వాములను చేసి జిల్లాస్థాయి పూర్వ ప్రాథమిక విద్యా సదస్సు నిర్వహించడం ఎక్కడ చూడలేదని, ఇది చాలా ఆనందంగా ఉందని అన్నారు. అభివృద్ధికి ముఖ్యమైనది మానవ సంపదని, మనిషికి కావాల్సింది మంచి ఆరోగ్యం, విద్య అవసరమన్నారు. మన పిల్లలకు మంచి విద్యను, కాలుష్యం, కల్మషం లేని వాతావరనాన్ని అందిస్తే చాలన్నారు.అప్పుడే సుస్థిర అభివృద్ధి జరుగుతుందన్నారు. పిల్లవాడికి చదువుకు సంబంధించి పునాది బాగుంటే మంచి పౌరులుగా తయారవుతారన్నారు. వారి భవిష్యత్తు బాగుండేలా పూర్వ ప్రాథమిక, ప్రాథమిక విద్యను నేర్పించాలన్నారు. బోధించడం కన్న గొప్ప వృత్తి ఏదీ లేదన్నారు. అంగన్ వాడి టీచర్లు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడంతో మంచి పునాది పడుతుందని, అప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. అంగన్వాడి టీచర్లు హెల్పర్లు తలుచుకుంటే అన్ని సాధించవచ్చన్నారు. సమస్యలు సమస్యగా గుర్తించి పరిష్కారం ఆలోచించి గురుతర బాధ్యతతో, ఆరోగ్యవంతమైన పోటీతో పని చేయాలని సూచించారు. గ్రామపంచాయతీతో సమన్వయం చేసుకుని కాలుష్య నివారణకు తోడ్పడాలన్నారు. బాల్య వివాహాల ను పూర్తిసాయిలో నివారించాలని, మహిళలు పిల్లల హక్కులను కాపాడితే కల్మషం లేని సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఆదర్శవంతమైన అంగన్వాడీలుగా ఎదగాలని ఆకాంక్షించారు. సంగారెడ్డి జిల్లా మిగితా జిల్లాలకు ఆదర్శం కావాలన్నారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ సిబ్బంది , అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్, విప్రో ఫౌండేషన్ ప్రతినిధులను ఆమె అభినందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. ఒక గ్రామం ఆదర్శవంతంగా ఉందంటే అక్కడ అంగన్వాడి బాగా పనిచేస్తుందని చెప్పవచ్చన్నారు. సెమినార్లు చెప్పిన అంశాలను అంగన్వాడీ టీచర్లు తమ తమ కేంద్రాల్లో అమలు చేయాలన్నారు. ప్రతీ పౌరుడి పునాది అంగన్వాడీలోనే ఉందన్నారు.తల్లి బాగుంటే బిడ్డ బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం మహిళలు చిన్నారుల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ప్రీస్కూల్ విద్యను అందిస్తున్న మన అంగన్వాడీ కేంద్రాలకు ఏ ప్లే స్కూల్ కూడా సాటిరాదన్నారు. జిల్లాలో స్యామ్, మామ్ పిల్లల నిష్పత్తి జీరోగా మారాలని సూచించారు. పని తీరు మరింత మెరుగు పరచుకుని పని చేయాలని సూచించారు. అనంతరం పోషణ పక్షం పోస్టర్లను ఆవిష్కరించారు. విప్రో ఫౌండేషన్ ప్రతినిధులు అందించిన ప్లే స్కూల్ మెటీరియల్ ను అంగన్వాడి కేంద్రాల టీచర్ల అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి పద్మావతి, అజీమ్ ప్రేమ్ జీ రాష్ట్ర ప్రతినిధి ఎం శ్రీనివాస్, జిల్లా ప్రతినిధి యోగేష్, విప్రో ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణ, మీనా, సీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తీగల మహేష్ శివరాత్రి రోజున రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నేటికీ ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎస్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మదు ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల, ముదిరాజ్ సంగం అధ్యక్షుడు గ్యారల మల్లేష్ ముది రాజ్, తుజాల్ పూర్ వీరెష్ ముదిరాజ్, మండల సలహాదా రుడు, అనంతారం మాజీ ఉప్ప సర్పంచ్ జింక గోపాల్ ముదిరాజ్ మండల ముదిరాజ్ సంగం కార్యదర్శి బుద్దుల అశోక్ ముదిరాజ్, దేవుని నర్సింలు, సుక్క శివకుమార్ భోయిని గణేష్, మెంగాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

సంగారెడ్డిని క్షయ రహిత జిల్లాగా మారుద్దాం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిని క్షయ రహిత జిల్లాగా ఏర్పాటు చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయం నుంచి నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. అనంతరం టిఎన్జీఓ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ.. 'ఎస్ వీకెన్ ఎండ్ టీబీ' అని పిలుపునిచ్చారు. ఒకప్పటి కంటే ఇప్పుడు టిబికి మెరుగైన మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స, మందులు ఇస్తారని, సరైన విధానంలో మందులు వాడితే పూర్తిగా తగ్గిపోతుందన్నారు. క్షయవ్యాధి లక్షణాలు, చికిత్స తదితర విషయాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గాయత్రీ దేవి మాట్లాడుతూ.. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే 2025 సంవత్సరం నాటికి క్షయ వ్యాధిని నిర్మూలించగలుగుతామన్నారు. టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం కోసం నెలకు రూ.500 వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. జిల్లా క్షయ నియంత్రణ అధికారికి డా. రాజేశ్వరి మాట్లాడతూ.. క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. జిల్లా ప్రభు త్వ మెడకల్ కాలేజి ప్రిన్సిపాల్ డా. వాణీ మాట్లాడుతు టిబి నిర్ధారణ పరీక్షల కోసం ఎస్ఏఏటి నాట్ పరికరాలను ఉపయోగిసున్నామన్నారు. ఐఎపి ప్రెసిడెంట్ డా. చక్రపాణి మాట్లా డుతూ.. టీబి నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు హాస్పి టల్స్ కలిసి కట్టుగా పని చేస్తున్నాయని అన్నారు. అనం తరం టిబి నియంత్రణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యో గు లకు ఉత్తమ సేవ పురస్కారాలను, జ్ఞాపికలను అందజేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి రాజేశ్వరి, ఐఎంఎ ప్రెసిడెంట్ డా. ఉషాకిరణ్, ఎంఎస్ ఆర్, మహేశ్వర మెడికల్ కళాశాలల డాక్టర్లు, విద్యార్థులు, టిబి అలర్ట్ ఇండియా, స్కోప్ ఎన్‌జిఓ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు ఆత్మీయ సమ్మేళనాలు దోహదం



నవతెలంగాణ-అమీన్‌పూర్

బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ఆత్మీయ సమ్మేళనాలు ఎంతగానో దోహదపడతాయని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అమీన్‌పూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను సమగ్రంగా వివరించడంతోపాటు రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆత్మీయ సమ్మేళనంలో వివరించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ప్రతీ కార్యకర్త పనిచేసున్నారని, వారి సేవలను పార్టీ ఎల్లప్పుడు గుర్తిస్తుందని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనానికి ప్రతీ గ్రామం నుండి పండగ వాతావరణంలో బయలుదేరి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఈర్ల దేవానందం, జెడ్పీటిసి గంగుల సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ దండు సునీత సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేద్దాం



నవతెలంగాణ-జిన్నారం

నేడు, రేపు సంగారెడ్డి జిల్లాలో కొనసాగనున్న సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రకు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేద్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన జిన్నారంలో శుక్రవారం ఆయన మాట్లా డుతూ.. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ.. సంక్షేమం, మతసామరస్యం, ప్రజా సంకల్పం, సామాజిక న్యాయం కోసం పోరుబాట కార్యక్రమాల నేప థ్యంలో యాత్ర కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. బీజేపీ హయాంలో ప్రజా సమస్యలు పరిష్కారనికి నోచుకో కపోవడం, నిత్యవసర సరుకులు ధరలు విపరీ తంగా పెరిగి పోవడం జరుగతు న్నదనారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రాలపై, ప్రతిపక్ష పార్టీల పై ఈడి, సిబిఐ సంస్థల దాడులు శృతి మిం చిపోతు న్నాయన్నారు. సామాజిక న్యా యం కోసం, ప్రజా సంక్షేమం, శ్రేయస్సు దరిమిలా పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరూ వెన్నుదన్నుగా నిలుస్తూ జన చైతన్య యాత్రను విజ యవంతం చేయాల న్నారు. కాగా నేడు జన చైతన్య యాత్ర హత్నూర, దౌల్తాబాద్ చేంరుకొని అక్కడినుండి జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి భారీ బైక్ ర్యాలీ ద్వారా చేరుకుంటు ందన్నారు. అనంతరం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో భారీ సభ కార్యక్రమం ఉంటు ందన్నారు. అలాగే రేపు జిల్లాలోని సదాశివ పట్టణం గుండా మోమిన్‌పేట్ మీదుగా వికారాబాద్ జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు.

జహీరాబాద్ లైజియం స్కూల్ పై చర్య తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జహీరాబాద్‌లోని లైజియం స్కూల్ సీబీఎస్‌సీ పేరుతో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం తోపాటు.. ఫీజులు చెల్లించని వారిని పరీక్షలు రాయనివ్వట్లేదని.. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న సదరు పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం డీఈఓ ఆఫీస్ ఏడి విజయకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎన్.సురేష్ మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలో వసంత విహార్ కాలనీలో గల లైజీయం స్కూల్ సీబీఎస్‌సి పేరుతో విద్యార్థుల వద్ద నుండి అధికమైన ఫీజులు వసూలు చేస్తున్నదన్నారు. ఫీజులు కట్టని విద్యా ర్థులను క్లాస్ రూమ్‌లోకి రానివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కనీసం సీబీఎస్సీ నియమ నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు తీసుకుంటున్నారన్నారు. క్లాస్ రూమ్‌లో డిజిటల్ ల్యాబ్లు, క్వాలిఫైడ్ టీచర్స్ కూడా లేరన్నారు. విద్యార్థులకు ఆటస్థలం లేక, పీఈటీ లేక మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారన్నారు. స్కూల్‌కు కనీసం పార్కింగ్ స్థలం కూడా లేదన్నారు. మున్సిపల్ పార్కును కబ్జా చేసి ఆ స్థలం తమ గ్రౌండ్ అని చెప్తున్నారని ఆరోపించారు. కనీస నిబంధనలు పాటించని సదరు పాఠశాలపై తక్షణమే చరయలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిద్దార్థ్, జిల్లా సహాయ కార్యదర్శి గంజి హర్షిత్, జిల్లా కోశాధికారి శ్రీకాంత్, డివిజన్ నాయకులు పవన్ కళ్యాణ్, శివ సాయి సురేష్ ,వరప్రసాద్, వికాంత్, సాయికుమార్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ గ్రామంలో పోషణ కార్యక్రమం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని వడ్డీ గ్రామంలో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, చిన్నారులతో అంగన్వాడీ టీచర్లు ప్రతిజ్ఞ చేయించారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. పౌష్టిక ఆహారం మంచిగా తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రఘునాథ్, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, విద్యా కమిటీ చైర్మెన్ నరసప్ప, 3 కేంద్రాల అంగన్ టీచర్లు, ఆశా వర్కర్లు విద్యార్థులు ఉన్నారు.



నియోజకవర్గంలో 54 పంచాయతీలకు అవార్డులు

- హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్కల్, కోహిర్, ఝరాసంగం మండలాలకు చెందిన 54 గ్రామ పంచాయతీలకు 2021-22 సంవత్స రానికి గాను దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సశక్తి కిరణ్ జాతీయ అవార్డులు రావడం పట్ల ఎమ్మెల్యే మాణిక్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, సెక్రటరీలను ఫ్రెండ్స్ కల్యాణ మండ పంలో శాలువాలతో శుక్రవారం సన్మానించి.. అవార్డులను అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు కష్టపడి విధులు నిర్వ హించడంతోనే ఈ అవార్డులు వచ్చాయని వారిని మెచ్చు కున్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాల్లో ప్రభుత్వాలు చేపడు తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్ద చేర్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాల్కల్ ఎంపీపీ అంజ మ్మ అధికారులు ఎంపీడీఓలు సుమతి, సుజాత నాయ క్, వెంకటరామ్‌రెడ్డి, మహేష్, సుజాత మరియు ఆయ గ్రామా ల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని ముంగి, హు స్సెల్లి, టేకుర్, న్యాల్ కల్, రుక్మాపూర్, ఖలీల్‌పూర్, మిర్జాపూర్ (ఎన్), ఉమన్నాపూర్, మల్గి తొమ్మిది గ్రామ పంచాయతీకు జాతీయ అవార్డులు వచ్చాయి. అవార్డులు రావడం పట్ల ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు సంతోషం వ్యక్తం చేశారు. న్యాల్‌కల్ ఎంపీపీ అంజమ్మ, న్యాల్‌కల్ ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, ఎంపీఓ సురేష్, సర్పంచులు, నాయకులు ముంగి నరసింహారెడ్డి, ఎంపీటీసీ చంద్రన్న పాటిల్ , సుధా రాణి వెంకట్ రెడ్డి, రుక్మాపూర్ స్వరూప నరసింహారెడ్డి, మారుతి యాదవ్, కార్యదర్శులు నాగభూషణం, శిల్ప తదితరులున్నారు.

ఝరాసంగం : గ్రామస్తుల కృషి వల్లనే మేదపల్లి గ్రామానికి దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ అవార్డు లభించిందని గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డును అందుకున్న అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ఈ పురస్కారం గ్రామ ప్రజలందరి సమిష్టి కృషి వల్లనే సాధ్యం అయిందన్నారు. పంచాయతీ కార్యదర్శి కాంచన రాథోడ్ కృషి ఎంతగానో ఉన్నదన్నారు. అలాగే గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్ శంకరమ్మ,వార్డ్ సభ్యులు,యువకులు మహిళలు ప్రజలు యువకులు అందరూ సహకరించి గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవడం వల్లనే ఇలాంటి పురస్కారం వచ్చిందని.. ఇకముందు ఇలాగే సహకరిస్తే గ్రామాన్ని ఇంకెంతో ముందుకు తీసుకెళ్లొచ్చు తెలిపారు.





కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రతకు సీఐటీయూ కృషి

- ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో సీఐటీయూనే గెలిపించాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు



నవతెలంగాణ-సదాశివపేట

సీఐటీయూ అంటేనే కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం పనిచేసే సంఘం అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంఆర్ఎఫ్ యూనియన్ సీఐటీయూ అధ్యక్ష అభ్యర్థి చుక్క రాములు అన్నారు. ఈనెల 28న ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో యూనియన్ ఎన్నికలు ఉన్న సందర్భంగా శుక్రవారం పరిశ్రమ దగ్గర గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో చుక్క రాములు పాల్గొని మాట్లాడారు. తమ యూనియన్‌ను గెలిపిస్తే.. రాష్ట్రంలో, జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో గతం కంటే మెరుగైన చారిత్రాత్మక వేతన ఒప్పందం సాధిస్తామని.. కంపెనీలో రిటైర్మెంట్ అయిన కార్మికులకు రిటర్మెంట్ బెనిఫిట్స్, కార్మికులందరికీ ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇందుకోసం చుక్క గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కంపెనీలో తాను రెండు అగ్రిమెంట్లు చేసి కార్మికులకు అనేక రకాల సౌకర్యాలను కల్పించినట్టు గుర్తు చేశారు. 2017 సంవత్సరంలో కార్మికులకు ఉచిత మెడికల్ సాధించిన చరిత్ర సీఐటీయూదే అన్నారు. మళ్ళీ ఇప్పుడు అది సాధించాలంటే కేవలం సీఐటీయూతోనే సాధ్యమైతుందన్నారు. రాష్ట్రంలో జిల్లాలోనే అనేక పరిశ్రమలలో కూడా ఇప్పటికే కార్మికులకు మంచి వేతన ఒప్పందాన్ని చేస్తూ కార్మికుల హృదయాల్లో సీఐటీయూ ఓ మంచి స్థానాన్ని సంపాదించుకున్నదన్నారు. కాబట్టి 28 న పరిశ్రమలో జరిగే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో చుక్క గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, మల్లేశం, జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, సాయిలు, ఎంఆర్ఎఫ్ సిఐటి యూనియన్ నాయకులు నర్సింలు, కృష్ణమూర్తి, సంతోష్ కుమార్, రాజు అశోక్ టీఆర్ఎస్‌కేవీ యూనియన్ నాయకులు రాములు, బాగారెడ్డి, రేవనప్ప పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





నవతెలంగాణ-కల్హేర్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని జెడ్పీటీసీ నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని బాచేపల్లిలో ఎంఎస్ఆర్ఈజీఎస్ కింద రూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు పనులకు శుక్రవారం ఆయన భూమిపూజ చేశారు. అన ంతరం మాటాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులు లేక రోడ్లన్ని బురద మయంగా మారుతూ ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో.. ప్రతీ గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం, డ్రయినేజీ వ్యవస్థకు ఉపాధి హామీ చట్టం కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. అనంతరం అదే గ్రామంలోని ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శి ంచారు. తరగతి గదులను భోజనశాలను వాటర్ ట్యాంకు లను డార్మెంటరీను తిరిగి చూశారు. వారానికి ఒకసారి వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని పాఠశాల సిబ్బందికి తెలిపారు. మండల రైతుబంధు అధ్యక్షులు దుర్గారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సంగారెడ్డి, సర్పంచ్ పద్మా బాపిరాజు సెట్, ఉపసర్పంచ్ సాయిలు, వార్డ్ మెంబర్స్ రాములు, బీఆర్ఎస్ నాయకులు ఇస్మాయిల్ పటేల్, ప్రవీణ్, విజయ్, పంచాయతీ సెక్రటరీ రమేష్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

మొదలుకుంటాతాండాలో కంటివెలుగు ప్రారంభం..

మొదలుకుంటాతాండా గ్రామంలో ఏర్పాటుచేసిన రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ నరసింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్ష నిర్వహించే విధానాన్ని పరిశీలించి.. పలువురికి కళ్ళ అద్దాలను అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. సీహెచ్ఓ ఏకాంతం, మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం, క్యాంపు మెడికల్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్, సర్పంచ్ తనయుడు గోవింద్, ఎంపీటీసీ తనయుడు గోపి, కృష్ణపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలి


సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు బాలమణి



నవతెలంగాణ-రామాయంపేట

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) పార్టీ చేపట్టిన జన చైతన్య యాత్ర విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు బాలమణి కోరారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జన చైతన్య యాత్ర నిజామాబాద్ నుంచి బస్సు యాత్రగా బయలుదేరి శనివారం మెదక్ జిల్లా శివారు అయిన రామాయంపేటకు చేరుకుంటుందని తెలిపారు. ఈ బస్సు యాత్రలో పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్, బృందం సభ్యులు జాన్ వెస్లీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములుతో పాటు సీపీఐ(ఎం) పార్టీకి చెందిన పలువురు నాయకులు రానున్నారని ఆమె తెలిపారు. నేటి జనచైతన్య యాత్రను ప్రజాస్వామిక శక్తులు, ప్రజాప్రతినిధులు, సామాజిక శక్తులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బాలమణి కోరారు.

నవతెలంగాణ
3
మెదక్
శనివారం 25 మార్చి 2023



వరి పంటకు అగ్గితెగులుపై రైతులకు అవగాహన



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రస్తుత దశలో వరి పంటకు అగ్గి తెగులు సోకి అధికంగా నష్టాన్ని కలిగిస్తుందని రైతులు రక్షణ చర్యలను తీసుకోవాలని మండల ఏఈవో నరెందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పోతారం గ్రామంలో రైతుల పంట పొలాలకు వెళ్లి అగ్గి తెగులుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంటకు వచ్చే అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజాల్6 గ్రాములు మరియు మాన్కోజెబ్ 25 గ్రాములు లేదా కాసుగా మైసిన్2.5 మిల్లీ లీటర్లు, లేదా ఐసోప్రోథయోలెన్1.5 మిల్లీ లీటర్లు, లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి, కార్యదర్శి రజితలతో పాటు రైతులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు భారీ ఏర్పాట్లు

- కామారెడ్డి నుంచి రామాయంపేటలో ప్రవేశం
- నేడు మెదక్‌లో బహిరంగ సభ







నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించనున్న జనచైతన్య యాత్ర కోసం ఏర్పాట్లను సిద్ధం చేశారు. బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం , సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 2023 మార్చి 17 నుంచి 29 వరకు జనచైతన్య యాత్రలు జరగనున్నాయని సీపీఐ(ఎం) పార్టీ మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏ మల్లేశం తెలిపారు. జనచైతన్య ఏర్పాట్ల సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల మందిని పేదలుగా మార్చిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని విమర్శించారు ఎందరో వీరులు తమ ప్రాణాలను అర్పించి సాధించిన స్వతంత్ర భారతం నేడు మతోన్మాదం కోరల్లో చిక్కి విలవిలలాడుతుందన్నారు ప్రజాస్వామ్యవాదులపై తీవ్రమైన దాడులకు తెగబడుతున్నదన్నారు. సోషల్ మీడియాలో తమ భావాలను వ్యక్తం చేసిన వారిపై కూడా అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ బీసీలు కోల్పోతున్నారన్నారు. జన చైతన్య యాత్ర కామారెడ్డి నుంచి శనివారం రామాయంపేట మీదుగా మెదక్ చేరుకోవడం జరుగుతుందన్నారు. మెదక్ పట్టణంలో మార్కెట్ యార్డ్‌లో జనచైతన్య యాత్ర బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు మేధావులు, కర్షకులు కార్మికులు, ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసమ్మ, సంతోష్ కుమార్, ప్రవీణ్ బసవరాజ్ అజయ్ షావుకాత్ తదితరులు పాల్గొన్నారు

వరల్డ్ టీబీ డే సందర్భంగా ర్యాలీ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

వరల్డ్ టీబి డే సందర్భంగా పెద్ద శంకరంపేటలో మండల వైద్యాధికారి వికాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పీసీ సిబ్బంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎవరికైనా టీబీ వ్యాధి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకోవాలని, వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సీ సిబ్బంది శ్రీహర్ష, శ్రీదేవి. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతర ఉత్సవాల్లో నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని పల్పనూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున జాతర ఉత్సవాల్లో చిట్కుల్ సర్పంచ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ దేవతలకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందని ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు కూడా ఎప్పుడు ఉంటాయని నీలం మధు ముదిరాజ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేశం సంతోష్ యువజన సంఘాల నాయకులు దీపక్, బాలు, శ్రీధర్, బాను, శివ, దీనిష్, తదితరులు పాల్గొన్నారు.

చల్మెడలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధులలో భాగంగా 20, లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఏమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, ఎంపీటీసీ నంద్యాలబాల్ రెడ్డి, వార్డు సభ్యులు, బాజారవీందర్, బొమ్మెన కిష్టయ్య అక్కపల్లి బాపురెడ్డి,ఆకుల తిరుమలయ్య, బండ దేవరాజు, ఒడ్డె ఎల్లవ్వ, గ్రామస్తులు మహేందర్, పర్శరాములు, రాములు, రాజయ్య, మల్లయ్య, భూదవ్వ, సతవ్వ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సంజీవ్



నవ తెలంగాణ-కౌడిపల్లి

గ్రామ స్థాయిలో నుంచి ఢిల్లీ దాకా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు జయంతి ప్రభుత్వమే అధికారకంగా నిర్వహించాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సంజీవ్ శుక్రవారం పేర్కొన్నారు. మున్సిపల్, జిల్లా స్థాయిలోనే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. జిల్లా స్థాయిలో జరిపి చేతులు దులిపేసుకోవడం కాక గ్రామస్థాయిలో కూడా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం కొందరికి మాత్రమే అందజేసి గొప్పలు చెప్పుకుంటున్నారని, 59 ఉపకులాలకు కూడా దళిత బంధు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలోని దళితులను గుర్తించి దళిత బంధు ఇవ్వాలని లేదంటే దళితుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాల మహానాడు జనరల్ సెక్రెటరీ యాదగిరి, కౌడిపల్లి మండల అధ్యక్షుడు ఊరట్ల శివ, నీరుడి కుమార్ తదితరులున్నారు.

కొత్తపల్లి పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్



హవేలీ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి విగ్రహావిష్కరణ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో శ్రీ సరస్వతి మాత విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థుల సహకారంతో సరస్వతి మాత విగ్రహాన్ని ప్రతిష్టించడం అభినందనీయమని ఎంపీపీ నారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జ్యోతి సిద్ది రెడ్డి, సర్పంచ్‌లు సంధ్యారాణి సాయిలు, యామిరెడ్డి,, స్కూల్ చైర్మన్ బాలరాజ్, పూర్వ విద్యార్థులు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే

నవ తెలంగాణ-టేక్మాల్



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని తహసీల్దార్ హర్దీప్ సింగ్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ నాగరాజు చిలిపిచేడ్ మండలానికి బదిలీపై వెళ్తుండడంతో ఆయనకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలతోపాటు అవార్డులు రివార్డులు ఉంటాయన్నారు. నాగరాజు లాంటి సీనియర్ అసిస్టెంట్ దాదాపు మూడు సంవత్సరాల పాటు మండలంలో విధులు నిర్వహించారన్నారు. అపూర్వ అనుభవం గల నాగరాజు ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. నాగరాజు మాట్లాడుతూ, తన విధి నిర్వహణలో ఎంతోమందికి సలహాలు సూచనలు ఇచ్చానని తన వల్ల ఎవరైనా ఇబ్బంది పడితే మన్నించాలని కోరారు. డీటీ మహేందర్, ఆర్ ఐ సాయి శ్రీకాంత్, భాస్కర్, షాదుల్లా, సక్కుబాయి, సాయిలు, రాధాకృష్ణ, రాధాకృష్ణ గౌడ్, బాలరాజు బేతయ్యలు ఉన్నారు.

కన్నుల విందుగా ఎల్లమ్మ కళ్యాణం

నవతెలంగాణ- కొల్చారం



కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో గ్రామస్తులు శుక్రవారం ఎల్లమ్మ కళ్యాణోత్సవం కన్నుల విందుగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణంలో భాగంగా గ్రామ సర్పంచ్ శివప్ప గారి మాధవి, శ్రీశైలం దంపతులు అలాగే కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దొడ్లె ఆంజనేయులు, అపర్ణ దంపతులు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఓడి బియ్యం సమర్పించారు. కళ్యాణ అనంతరం ఆత్మకమిటీ డైరెక్టర్ దొడ్లె అంజనేయులు ఆధ్వర్యంలో ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే శనివారం సాయంత్రం అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధప్ప, విశ్వపతి, రవీందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సేవలకు ఉత్తమ పురస్కార్ అవార్డులు















నవ తెలంగాణ-నర్సాపూర్

టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గ్రామ పంచాయతీలలు ఎంతో అభివృద్ధి చెందాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి హాజరై అవార్డులకు ఎంపికైన ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులను. పంచాయతీ కార్యదర్శులను ఎంపీటీసీలను సన్మానం చేసి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల రూపురేఖలు మారాయని అన్నారు. అన్ని గ్రామాలు అభివృద్ధి చెంది పరిసరాల పరిశుభ్రత పల్లె ప్రకృతి వనాలు. డంపింగ్ యార్డ్. స్మశాన వాటికలు వంటి మరెన్నో అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. అంతేగాక మన ఊరు మనబడి కార్యక్రమంలో పాఠశాలలు అన్ని అభివృద్ధి చెందాయని తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలన్నారు. గ్రామపంచాయతీలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను ఈనెల చివరి వరకు చెల్లించడం జరుగుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు యథావిధిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, డీఆర్‌డీఎ పిడి శ్రీనివాస్,, ఇన్చార్జి ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, జడ్పిటిసి బబ్యా నాయక్, సిడిపిఓ హేమ భార్గవి,, ఎంపీడీవో మార్టిన్ లూథర్, వివిధ గ్రామాల సర్పంచులు శివకుమార్, కరుణాకర్, లావణ్య రవి, విజయ భాస్కర్, కృష్ణ ఎంపీటీసీలు కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి : పట్టుదలతో పనిచేసినప్పుడే అనుకున్నది సాధిస్తామని ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో నర్సాపూర్ నియోజకవర్గంలోనే అధికంగా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి అవార్డులు అందజేశారు. మండలంలో 29 గ్రామపంచాయతీలకుగాను 19 గ్రామ పంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికయ్యాయి. అత్యధికంగా రాయిలాపూర్ 5, వెలమ కన్నా 4 అవార్డులు అందుకున్నారు. పేదరిక నిర్మూలన, ప్రజా ఆరోగ్యం, చైల్డ్ ఫ్రెండ్లీ, రక్షిత మంచినీరు, మౌలిక వసతులు, సాంఘిక సంక్షేమం, క్లీన్ అండ్ గ్రీన్‌తోపాటు ఇతర పనులలో మెరిట్ ఉన్న పంచాయతీలకు అవార్డులు అందజేశారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమంలో సర్పంచులు కష్టపడి పనిచేసిన దానికి ఫలితంగానే అవార్డులు కైవసం చేసుకున్నారన్నారు. పోటా పోటీపడి గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కార్యదర్శులు కృషి చాలా ఉందన్నారు. ఐకెపి సిబ్బంది ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాలాభిషేకం చేశారు. మహిళా రుణాల కోసం డబ్బులు విడుదల చేస్తామని, మహిళలు రుణాలు పొంది అభివృద్ధి చెందాలనదే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాసులు ఎమ్మెల్యే మదన్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు, జడ్పిటిసి కవిత, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచులు, సెక్రటరీలు ఉన్నారు.

నవ తెలంగాణ-హవేలి ఘనపూర్ : గ్రామాలలో అభివృద్ధి పారిశుధ్యం ముందంజలో ఉన్న గ్రామాలకు జాతీయ అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మొదటి, రెండో, మూడో విడతలు జాతీయ అవార్డులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామపంచాయతీలు మరింత అభివృద్ధి గ్రామాలలో చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి ఎంపీడీవో శ్రీరామ్, ఎం పి ఓ ప్రవీణ్ కుమార్, ఏపీవో రాజ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట : ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా నీరు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆనందమేరి అధ్యక్షతన శుక్రవారం దీన్ దయాల్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి మాసుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. మెరుగైన జీవనోపాధి, ఆరోగ్య పంచాయతీ, పిల్లల స్నేహపూర్వక గ్రామం, తగినంత నీరు కలిగిన గ్రామం, పరిశుభ్రతలు, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయం, సామాజిక సురక్షిత, మంచి పాలన, మహిళ స్నేహపూర్వకమైన, వీటికి వివిధ గ్రామాలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతాత్వికాస్ పురస్కార్‌ను పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు, ఎంపిటిసిలకు, శాలువాతో సన్మానం చేసి అవార్డులను అందజేశారు. ఎంపీడీవో ఆనందమేది మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలన్నారు. దీన్ దయాల్ పంచాయతీ పురస్కారం అవార్డులు పొందిన ప్రతి గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, జడ్పిటిసి శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాం, రమేష్ చంద్ర నాయక్, ఐజేపి ఏపిఎం లక్ష్మీనరసమ్మ, సీనియర్ అసిస్టెంట్ విజయ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నేషనల్ పంచాయతీ అవార్డ్స్ ను ఇంచార్జ్ ఎంపిడిఓ రాజేందర్,ఎంపీపీ సిద్ధరాములులు అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా పల్లెలను పట్టణాలను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం బాగుంటుందని సంకల్పంతో గ్రామ సర్పంచులు సెక్రటరీలు గ్రామంలో పారిశుధ్య పనులతో పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేసినందుకు మండలంలోని 14 గ్రామపంచాయతీలకుగాను 12 గ్రామ పంచాయతీలు ఎంపిక కావడంతో పలు గ్రామాల సర్పంచులకు వివిధ కేటగిరీలో అవార్డులను అందజేశారు. అవార్డులు పొందిన సర్పంచులకు ఎంపీపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అమర సేనా రెడ్డి, అనూష, రజిత, సునీత, నరసవ్వ, బాల్ నరసవ్వ, కవిత ప్రీతి, అరుణ్, అనిల్ కుమార్, కృష్ణవేణి, ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, సురేష్,కో ఆప్షన్ గౌస్, సెక్రటరీలు అరిఫ్ హుస్సేన్,ప్రశాంత్ గౌడ్,నరసింహారెడ్డి, నర్సింలు, ప్రేమ, నాగలక్ష్మి, కవిత,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్ : నేషనల్ పంచాయతీ అవార్డ్స్ గ్రహీత గ్రామపంచాయతీల పురస్కార సన్మానంలో భాగంగా పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఉత్తమ గ్రామపంచాయతీల సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగంలు శాలువాలు మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.. 2021-22 సంవత్సరానికిగాను మండల పరిధిలోని నేషనల్ పంచాయతీ అవార్డ్స్ గ్రహీత గ్రామపంచాయతీగా ఎన్నిక కాబడిన సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఈ పురస్కారాలను అందించారు. ఆయా విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పెద్ద శంకరంపేట్ పుత్తూరు బద్దారం ఇసుకపాయల తాండ కమలాపూర్.. మూసాపేట్ దానం పల్లి గొట్టిముక్కుల టెన్కటి కోలపల్లి సంగారెడ్డి పేట్ బుజరాంపల్లి చీలపల్లి, ఈరోజు పల్లి, లక్ష్మాపూర్, ఆరేపల్లి జమ్మికుంట కే వెంకటాపూర్ గ్రామాల సర్పంచ్లకు పంచాయతీ కార్యదర్శులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ పురస్కార్ గ్రామపంచాయతీ అవార్డులు మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లకు శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఎంపీడీవో గణేష్ రెడ్డి అధ్యక్షతన ఉత్తమ పురస్కార్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పనులు, సేవలకుగాను ప్రభుత్వం మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు ఆయా విభాగాల్లో (వ్యక్తిగత) పురస్కారాలు లభించగా, సర్పంచులతో పాటు, కార్యదర్శులను జడ్పీటీసీ, ఎంపీపీని శాలువలతో సన్మానించి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జడ్పిటిసి మేఘమాల సంతోష్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీవో మహిపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండలం వరిగుంతంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. లక్ష్యాన్ని మించి కంటి పరీక్షలు చేస్తుండడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సరాసరి 150కి పైగా కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం కాగా, అంతకుమించి ప్రజలను చైతన్యపర్చి కంటి పరీక్షలు చేస్తుండడం సంతోషకరమన్నారు. కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును, రికార్డులను, అద్దాల పంపిణీ రికార్డులను పరిశీలించి వైద్యాధికారులతో శిబిరాల నిర్వహణ తీరును తెలుసుకున్నారు. శుక్రవారంతో శిబిరం ముగియనున్నందున ఇంకా మిగిలి ఉన్న వారం దరికీ కంటి పరీక్షలు చేయించేలా ఆశా వర్కర్లు, అంగన్వాడీ, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించి శిబిరానికి వచ్చేలా చూడాలన్నారు. దూరపు చూపుతో బాధపడుతున్న వారికి ఆర్డర్ ద్వారా ఇప్పటి వరకు 17 వేల కళ్లజోళ్లు తెప్పించి ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్ల ద్వారా అందించామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబ, డాక్టర్ కిరణ్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, జడ్పీటీసీ మేఘాల సంతోష్, ఏపీవో మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-నర్సాపూర్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ పట్టణ అర్బన్ పార్క్ సమీపంలో హైదరాబాద్ .మెదక్. ప్రధాన రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసుల కథల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ వైపు నుంచి నర్సాపూర్ వైపు వస్తున్న హుండాయ్ ఇయాన్ వాహనం నర్సాపూర్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఇనోవా వాహనాలు అటవీ ప్రాంతంలోకి రాగానే ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో హుండాయ్ ఇయాన్ వాహనంలో ఉన్న హైదరాబాద్ చింతల్‌కు చెందిన కర్ర శ్రీనివాస్ (42)కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

టీబీని తరిమేద్దాం ఆరోగ్యంగా ఉందాం

నవతెలంగాణ-టేక్మాల్



టీబీ ప్రాణాంతకమైన వ్యాధి అని టీబీని తరిమేసి అందరం ఆరోగ్యంగా ఉందామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శాలిని అన్నారు. శుక్రవారం టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రపంచ టీబి నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. టీబీ ప్రాణాంతక వ్యాధి అని, సర్ది దగ్గు తుమ్ములు, రెండు వారాల కంటే మించి ఉంటే దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లకు చూపించుకోవాలన్నారు. తెమ్మడ పరీక్షలు నిర్వహించుకున్న అనంతరం వైద్యుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. టీబీ సోకిందని నిర్ధారణ అయితే, వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. క్రమం తప్పకుండా వైద్యుల సలహాలు సూచనలు తీసుకొని, సకాలంలో వైద్యం అందించాలన్నారు. అనంతరం టేక్మాల్ పురవీధుల గుండా విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు.

డీటీఓ కార్యాలయం ఎదుట యూఎస్పీసి ఆందోళన




నవతెలంగాణ-మెదక్ రూరల్

ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, ఈకుబెర్‌లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లుల చెల్లింపులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం యూఎస్పిసి జిల్లా స్టీరింగ్ కమిటీ అధ్వర్యంలో జిల్లా ఖజానా అధికారి (డీటీఓ) కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్పిసి నాయకులు సంగయ్య వెంకట్రామి రెడ్డి ,శ్రీనివాస్ రావ్ పద్మా రావ్‌లు మాట్లాడుతూ, ధనిక రాష్ట్రం అని చెప్పే ప్రభుత్వం జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉందన్నారు. అన్ని అలవెన్సులు జీపిఎఫ్ అడ్వాన్సులు,భీమా సొమ్ములు కూడా చెల్లింపులు జరగకపోవడంతో ఉద్యమం నిర్వహించాల్సి వచ్చిందని అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో జీతాలు చెల్లించాలని ఉద్యమం చేయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ ఉద్యమం నిర్వహించింది నీళ్ళు,నిధుల కోసమని, నేడు ఉద్యోగుల భవిష్య నిధి, జీవితా భీమా, మెడికల్ బిల్లులు కూడా చెల్లించని దుస్థితికి రావడం ఈ ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలు, దుబారా ఖర్చులు ప్రధాన కారణమని వారు విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం మూడు రోజులలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల ఆమోదానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 28వ తేదిన చలో సెక్రెటరియట్ యూఎస్పిసి అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిటీఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ రెడ్డి, టిపిటీఎఫ్ జిల్లా నాయకులు రాజేంద్ర ప్రసాద్,మధుసూదన్ రెడ్డి, రాజయ్య, అల్వాల రమేష్, హీరా లాల్, దేవీ సింగ్,గోపాల్, రామచంద్ర రెడ్డి, సురేందర్, యాదగిరి,పద్మ,సంగీత, విజయకుమార్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగం, కొమ్ము రమేశ్, నజీరొద్దీన్, ముద్దుల సత్యం, మంగ్యా నాయక్ , సాయి బాబా, విఠల్ రెడ్డి,లక్ష్మణ్ టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు శీతల్ సింగ్, రవీందర్ రెడ్డి, భూషణం, సుధాకర్,అజయ్‌తో పాటు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరుదాన్యాలతోనే పోషకాలు

నవ తెలంగాణ-చిలిపిచేడ్



చిరుదాన్యాలతోనే పోషకాలు అధికమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు చిరుధాన్యాల పైన రాగులు, సజ్జలు, కొర్రలు, అరికెలు, ఊదలు, సామలు అవగాహన కల్పించారు.



గ్రూప్-1 ఉచిత శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

- బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.పి. కృష్ణదయ సాగర్

నవ తెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్ ద్వారా తెలంగాణలో జరగబోయే గ్రూప్ 1 పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.పి. కృష్ణదయ సాగర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీ అభ్యర్థులు నేరుగా బీసీ స్టడీ సర్కిల్‌లో ఈ నెల 25 నుంచి 28వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 29 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న వారు, ఏదైన ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న వారు, బి.సి స్టడీ సర్కిల్ లో ఇంతకు ముందు శిక్షణ పొందిన వారు ఈ ఉచిత శిక్షణకు అర్హులు కారని తెలిపారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 0878 - 224941, బి.సి. స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఆఫీస్ పని వేళలలో సంప్రదించాలని తెలిపారు.

ఆదాయం, అభివృద్ధిలో మహిళలు ముందుండాలి

- అర్బన్ మండల సమైక్య సమావేశంలో వక్తలు

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్



మహిళలు అభివృద్ధిలో ముందుకు సాగి ఆదాయపరంగా రాణించాలని ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల్ రంగం అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండల గ్రామ సంఘాల మహిళ సమైక్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళా సమాఖ్యలు అవకాశాన్ని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని అట్లాగే ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సమైక్య లావాదేవీలపై చర్చించారు. కార్యక్రమానికి 20 గ్రామ సంఘాల అధ్యక్షులు, ఏపీఎం చంద్రం, మండల సమైక్య అధ్యక్షురాలు కోమల, కార్యదర్శి కవిత ,కోశాధికారి రాజేశ్వరి, సహాయ కార్యదర్శి సునీత, ఉపాధ్యక్షురాలు అఖిల తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



మున్సిపల్ బడ్జెట్ సమావేశాలకు హాజరైన సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, మున్సిపల్ పాలకవర్గం శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు. హుస్నాబాద్ మున్సిపల్ అభివృద్ధికి అన్ని విధాల సహకరించాలని కోరారు.

విద్యార్థులకు కంప్యూటర్లు ఎంతో దోహదపడతాయి

- డీఈఓ శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

విద్యార్థులకు కంప్యూటర్లు ఎంతో దోహదపడతాయని సిద్దిపేట జిల్లా డీఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు ఈ సందర్భంగా మండలంలోని లద్నూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దాతల సహాయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ గది గ్రంథాలయ గదులను ఆయన ప్రారంభించారు . అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరే లక్ష్మీనరసయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి విద్యార్థుల కోసం కంప్యూటర్లు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు కంప్యూటర్ దాతలు నరసింహారెడ్డి వైద్యం భాస్కర్ 1985-86 ఎస్ఎస్‌సి బ్యాచ్ 1991-92 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మొగుల నరసింహారెడ్డి, సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, ఎంపిటిసి గుజ్జుల సమ్మయ్య, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ పాకాల జయ, వైస్ చైర్మన్ జీడికంటి కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

భద్రాచల సీతారాముల కల్యాణం వాల్ పోస్టర్స్, కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ-గజ్వేల్

రామకోటి పురస్కరించుకుని ఈ నెల 30వ తేదీన భద్రాచల దేవస్థానంలో జరిగే సీతారాముల కల్యాణం 12ఏళ్లకోసారి జరిగే వసంత పక్ష పుష్ప రథోత్సవములకు సంధించిన వాల్ పోస్టర్స్, కర పత్రాలను శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో శుక్రవారం కిరాణ వర్తక సంఘంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామకోటి రామరాజు కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది భిక్షపతి, సెక్రెటరీ మెట్రాములు, చిగుల్లపల్లి యాదగిరి, మర్యాల శ్రీను, కాపర్తి వైకుంఠం, నంగునూరి సత్యనారాయణ, దూబకుంట లచ్చులు, దూబకుంట ప్రభాకర్, అత్తెల్లి లక్ష్మయ్య, దొంతుల సత్యనారాయణ, మర్యాల లింగం, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

28న వారసంతల వేలం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పశువుల, కూరగాయలు వారసంత నిర్వహణకు ఈ నెల 28న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వేలం పాట నిర్వహిస్తున్నట్టు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి మార్చి 31, 2024 వరకు వారసంత నిర్వహణకు వేలం పాట నిర్వహిస్తున్నామని ఆసక్తి గల వారు పశువుల సంతకు రూ.20 వేలు, కూరగాయల సంతకు రూ.12 వేలు ధరవాతుగా చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి తెలిపారు.

క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-రాయపోల్

క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాయపోల్ వైద్యాధికారి డాక్టర్ మహారాజ్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెండు వారాల నుంచి ఎడతెరపి లేని దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి తగ్గడం, ఛాతీలో నొప్పి, బరువు తగ్గడం, దగ్గినప్పుడు రక్తం పడటం వంటి లక్షణాలు కనిపిస్తే క్షయ వ్యాధి సోకినట్లు గుర్తించాలని తెలిపారు. ఈ వ్యాధి గ్రస్తులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే సూక్ష్మక్రిముల ద్వారా వ్యాధి వ్యాప్తి చెందుతుంది అన్నారు. ఈ వ్యాధి లక్షణాలు గల రోగులు ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల వద్దకు చికిత్స కోసం వచ్చినట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి సమాచారం అందించాలన్నారు. క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. ది ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి ఏస్ఓ సుగంధలత, ఏపీఎంఓ రాములు, సూపర్వైజర్ వినోద, ఆయుష్ ఫార్మసిస్ట్ లింగం, ఆశ వర్కర్లు యాదమ్మరజిత, భాగ్యలక్ష్మి, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీకి జైలు శిక్ష విధించడం కేంద్ర ప్రభుత్వ కుట్ర

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్



రాహుల్ గాంధీ 2019లో కర్ణాటక రాష్ట్రంలో ప్రచారంలో భాగంగా నీరజ్ మోడీ , మోడి పేర్లు ఉన్నవాళ్లతో దేశం ఇబ్బందులకు గురవుతుందని అన్న ఒక మాటకు గుజరాత్‌లోని సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాల జైలు శిక్ష వేయడంపై కేంద్ర ప్రభుత్వ కుట్ర ఉందని పీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి అన్నారు. రాహుల్ గాంధీ జైలు శిక్ష విధించడాన్ని నిరసిస్తూ హుస్నాబాద్ మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, అక్కన్నపేట మండలాధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, కోహెడ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, చిగురుమామిడి మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్స్ చిత్తారి పద్మ, భూక్య సరోజన, వల్లపు రాజు, వున్నసది లావణ్య, పట్టణ అధ్యక్షులు చెన్నవేని విద్యాసాగర్, వివిధ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

- 26న సిద్దిపేటకు చేరుకోనున్న జన చైతన్య యాత్ర
- 27న బహిరంగ సభ
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య

నవతెలంగాణ-కొండపాక



బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) తలపెట్టిన జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఉమ్మడి కొండపాక మండల కార్యదర్శి బాల్ నర్సయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతుందన్నారు. దేశం అంటే ఆదానీ, అంబానీ సొత్తుగా మార్చేశారని దుయ్యబట్టారు. ఒక్క శాతం ఉన్న బడా కార్పొరేట్ల వద్ద 40% సంపాదన పోగు పడిందన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క సమస్యను పరిష్కారం చేయట్లేదన్నారు. ధరలు, నిరుద్యోగం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని మండిపడ్డారు. లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్నారన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే ఈ జన చైతన్య యాత్ర 26వ తేదీన సిద్దిపేట జిల్లాకు వస్తుందని, 27వ తేదీన శివం గార్డెన్స్ సిద్దిపేటలో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కమిటీ సభ్యులు కొమురవెల్లి కనకయ్య, వెలకట్ట శాఖ సభ్యులు బర్మ కొమురయ్య, పెరుగు మల్లేశం, సింగపాక పోశయ్య, పెరుగు పోశయ్య ఎర్రబోయిన యాదయ్య మెరుగు నర్సింలు అమ్ముల కనకయ్య ఎర్రబోయిన చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ-బెజ్జంకి

జిల్లా కేంద్రంలోని శివం గార్డెన్ యందు ఈ నెల 27న తలపెట్టిన సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర బహిరంగ సభను కార్మికులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హజరై విజయంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర కరపత్రాలను సీపీఐ(ఎం) నాయకులు అవిష్కరించారు. ఈ నెల 26న మండలంలోని దేవక్కపల్లి గ్రామానికి సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర చేరుకుంటుందని మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున హజరై ఘన స్వాగతం పలికాలని శ్రీనివాస్ కోరారు. సీపీఐ(ఎం) నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక సంఘర్ష ర్యాలీ

- జయప్రదం చేయాలని జీపు జాత

నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాముని గోపాల స్వామి కోరారు. సిద్దిపేట ముస్తాబాద్ చౌరస్తాలో జీపు జాతాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కోడ్‌లను తీసుకువచ్చి పెట్టుబడుదారులకు, కార్పొరేట్ శక్తులకు, యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఫలితంగా కార్మికవర్గం తమ హక్కులు కోల్పోయి కనీస వేతనాలకు నోచుకోక, పెరిగిన ధరలతో జీవితాలను వెళ్లదీయలేక అరాకలితో జీవించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక చట్టాల అమలుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాలు హమాలీ, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని దివాలా తీస్తూ ఉన్న వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా చట్టాలను తీసుకువచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని వ్యవసాయం కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తే ప్రజల ఆహార భద్రత కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని పెట్టిన పెట్టుబడికి రెండింతలు ధర కల్పించాలని, ఎరువుల, పురుగు మందుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనిని ప్రారంభించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెంచిన నిత్యవసర సరుకులు ధరలను, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక సంఘర్ష యాత్రకు జిల్లా నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, నాయకులు మామిడాల కనకయ్య, మద్దెల అంజయ్య, మాధవ నాగరాజు పాల్గొన్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సర్పంచ్ ఆది శ్రీనివాస్ అన్నారు. చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దంత వైద్యులు డాక్టర్ ప్రణీత్ యాదవ్ సహకారంతో అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు ఆధ్వర్యంలో పరీక్షలకు సంబంధించిన సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మురళి కృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, అనిల్ కుమార్, భాగ్యలక్ష్మి, ఏఐఎస్బి మండల నాయకులు ఛత్రపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి

విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి సిద్దిపేట జిల్లాకు మంచి పేరును తేవాలని సర్పంచ్ కిష్టయ్య, టీఆర్ఎస్‌వి జిల్లా నాయకులు నిమ్మ నితిన్ కోరారు. శుక్రవారం మండలంలోని అల్వాల గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో వందకు



వంద మార్కులు సాధించి విద్యార్థులు జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి జావిద్, పత్తి రాజు, బాబు, రామచంద్రం, ఉపాధ్యాయులు పి శ్రీనివాస్ విట్టల్ ఎల్లయ్య శ్రీనివాస్ మల్లయ్య పాటు తదితరులు ఉన్నారు.

పేపర్స్ లీకేజీకి సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలి

నవతెలంగాణ-సిద్దిపేట



టీఎస్‌పీఎస్‌సీ పేపర్స్ లీకేజీకి బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలని సిద్దిపేట విద్యార్థి సంఘాల ఐకాస నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పేపర్స్ లీకేజీ ఘటనను ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐపిఎస్‌యు, ఎస్ఎస్‌యుఐ, పివైఎల్ సంఘాల నాయకులు కెసిఆర్ దిష్టిబొమ్మ యాత్రకు పిలుపునివ్వడంతో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి నుంచే విద్యార్థి, యువజన సంఘాల నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. శుక్రవారం విద్యార్థి, యువజన సంఘాల నాయకులు సీఎం దిష్టిబొమ్మ యాత్ర నిర్వహించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థి నాయకులకు పోలీసులకు తీవ్ర తోపులాట జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులను పోలీసులు బలవంతంగా జీపుల్లోకి ఎక్కించి అరెస్ట్ చేసి సిద్దిపేట వన్ టౌన్ , టూ టౌన్‌లకు తరలించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ , ఏఐపిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మన్నే కుమార్, ఎస్ ఎస్ యు ఐ, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజ్మత్, అనిల్ మాట్లాడుతూ తక్షణమే టీఎస్‌పీఎస్‌సీ బోర్డ్ ప్రక్షాళన చేసి, ఛైర్మెన్ జనార్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ -1 ప్రిలిమ్స్ అర్హత పొందిన అభ్యర్థులకు లక్ష రూపాయలు చెల్లించాలని, ప్రతి నెల రూ.3016లను నిరుద్యోగులకు అందించాలన్నారు. పోటీ పరీక్షలకు అప్లై చేసుకున్న వారికి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు విద్యానాథ్, సంతోష్, ప్రతాప్, సుజిత్, సాయి, ప్రదీప్, ప్రణయ్, నవీన్, శివ, లక్ష్మన్, హిమవంత్ తదితరులు పాల్గొన్నారు.

సకల సదుపాయాలతో హుస్నాబాద్ అభివృద్ధి

- రూ.1981.90 కోట్ల తో మున్సిపల్ బడ్జెట్
- పేదలకు న్యాయం చేసేందుకే ఉన్నాం
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సకల సదుపాయాలతో హుస్నాబాద్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేపట్టామని, అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పురపాలక సంఘంలో జరిగిన బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మునిసిపల్ కమిషనర్ రాజ మల్లయ్య అధ్యక్షతన మునిసిపల్ అకౌంటెంట్ రేణుక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యుల సమక్షంలో బడ్జెట్ ప్రసంగం చేశారు. ప్రశాంత వాతావరణంలో బడ్జెట్‌ను అందరూ సభ్యులు ఆమోదించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ వెంచర్లు, పబ్లిక్ హెల్త్‌కు సంబంధించి షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించి అధిక వసూలు, చెత్త సేకరణలో సిబ్బంది డ్రైవర్లను ఏ ప్రాతిపదికలో తీసుకున్నారని, కుక్కల, పందుల, కోతులు బెడద లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని కౌన్సిలర్లు సూచనలు చేశారు. కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ హుస్నాబాద్ పురపాలక సంఘం బడ్జెట్ సమావేశాలు ప్రశాంత వాతావరణంలో జరగడం శుభపరిణామమన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 3 విడతలుగా అత్యంత పారదర్శకతతో పట్టాలను అందించామన్నారు. ఇంకా ఎవరైనా అనలైన అభ్యర్థులకు అన్యాయం జరిగి ఉంటే సాక్ష్యాలతో వస్తే తప్పకుండా అందజేస్తామన్నారు. పురపాలక సంఘం అభివృద్ధిలో పై స్థాయిలో ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించడానికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సతీష్



కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణం ఎంతో పెరుగడం వల్లనే ఈ రోజు మున్సిపల్ బడ్జెట్ రూ.19 కోట్ల 81లక్షల 90 వేలకు చేరుకుందన్నారు. పట్టణంలోని క్రమబద్ధీకరణ చాలా ముఖ్యమని చైర్మన్, కౌన్సిలర్లు, సత్వరమే ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. షాపింగ్ కాంప్లెక్స్, ఇతరత్రా ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. నేషనల్ హైవే పనులు ప్రారంభమయ్యాయని, అంబేద్కర్ చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అన్ని రకాల సదుపాయాలతో అభివృద్ధిలో అర్ బి రోడ్డులు వేస్తున్నామన్నారు. సిసి రోడ్డులు వంద శాతం ఉన్న మునిసిపాలిటీ హుస్నాబాద్ ఒక్కటే నన్నారు. వందశాతం టాక్స్ వసులు చేయాలని, 109 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉన్నా సరిపోవట్లేదన్నారు. గౌరవెళ్లి ప్రాజెక్ట్ పనులు వేగంగా జరిగేం దుకు కలెక్టర్ ఎంతగానో సహకరించారని అభినందించారు. మునిసిపల్ కార్యాల యం అందరికీ ఆమోదయోగ్యమైన ప్రదేశంలో నిర్మించడానికి అదనపు కలెక్టర్ ఎంతగానో సహకరించారన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

నవతెలంగాణ-మద్దూరు



చేపల వేటకు వెళ్లి ఓ మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్ (45) గత కొన్నినేళ్లుగా చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఓ కాంట్రాక్టర్ వద్ద చేపలను పట్టేందుకు కూలిగా మాట్లాడుకుని లద్నూరు రిజర్వాయర్లు చేపల వేటకు వెళ్లాడు . తేప్పల సహకారంతో రిజర్వాయర్‌లోకి దిగి చేపల వేట కొనసాగిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి గల్లంతయ్యాడు. తోటి మత్స్యకారులు కొద్దిసేపు శ్రీనివాస్ కోసం గాలించగా అప్పటికే శ్రీనివాస్ మృతి చెంది ఉన్నాడు. అతని మృత దేహాన్ని బయటకు తీశారు. ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్లాస్టిక్ నిర్మూలన కోసమే స్టీల్ బ్యాంక్



నవతెలంగాణ-నంగునూరు

ప్లాస్టిక్ నిర్మూలన కోసమే స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాజగోపాల్ పేట, గట్ల మల్యాల గ్రామాలలో మహిళలకు వడ్డీ లేని రుణాల పత్రాలను పంపిణీ పంపిణీ చేశారు. రాజగోపాల్ పేట గ్రామంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 75 వేలు, మహిళా సమైక్య ద్వారా 75 వేలు, మొత్తం రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా గ్రామ ప్రజలందరూ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును వినియోగించుకోవాలన్నారు. ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ తదితర రోగాలు వస్తున్నాయని, వాటిని నిరోధించేందుకే మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో గ్రామాలలో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ సర్పంచ్ ఏల రాజేంద్ర, ఏపిఎం ఆంజనేయులు, సీసీలు శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, వీఓఏలు గంగరాం, వాణి, రేణుక, నాయకులు వేణుగోపాల్, రంగు రాజు గౌడ్, జాజాల చందు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం





నవతెలంగాణ-నంగునూరు

కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ రైతు ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు సంగు పురేందర్, డాకూరి భాస్కర్ రెడ్డి, మల్లేశం, జనార్దన్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వేలేటి భాస్కర శర్మ అన్నారు. శుక్రవారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని హసన్ మీరాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ ఎంటే లక్ష్మీ నాగయ్య చేతుల మీదుగా ప్రారంభించామని చెప్పా రు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు మల్లేశం, గిరి, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, బీఆర్ఎస్ నాయకులు ఎంటే రమేష్, ఏఎన్ఎం లు భారతి, సుజాత,తిమ్మాపూర్ పిహెచ్ సి సిబ్బంది డా.గౌతమి,స్వాతి, అరుంధతి, ఆప్తో మేటిస్ట్ యూసుఫ్, ఆశాలు రేణుక, మణెమ్మ, నాగరాణి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

చేర్యాల పట్టణ బంద్ సంపూర్ణం

- బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- ఇంటి పన్నులు తగ్గించేంతవరకు ఉద్యమం ఉధృతం చేస్తాం
- జేపీసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో ఇంటి పన్నులను తగ్గించే వరకు ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని జేపీసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ తెలిపారు. ఇంటి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ జేపీసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పట్టణ బంద్ శాంతియుతంగా, సంపూర్ణంగా సాయంత్రం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ గతంలో అనేక రాజకీయ పార్టీలు అనేక సందర్భాలలో వివిధ కారణాల చేత బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. కాని శుక్రవారం జరిగిన పట్టణ బంద్‌లో ప్రజలే ముందుకొచ్చి స్వచ్ఛందంగా బంద్ పాటించడం చేర్యాల చరిత్రలో నిలుస్తుందని అన్నారు. ఈ బంద్ పూర్తిస్థాయిలో విజయవంతం కావడానికి కొంతమేరకు మున్సిపల్ కౌన్సిలర్‌లు, కమిషనర్ మొండి వైఖరే ఇందుకు కారణమన్నారు. పెంచిన పన్నుల తీరు ప్రజలలో ఎంత తీవ్రమైన వ్యతిరేకత ఉందో ఇప్పటికైనా పాలక వర్గం అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి పట్టణాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి రూ.15 కోట్ల అప్పులు తెచ్చి మున్సిపాలిటీని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. ఓట్లు వేసిన 7వేల కుటుంబాల పక్షాన నిలబడుతారో వ్యతిరేకంగా ఉంటారో తేల్చుకోవాలన్నారు. సమస్య తీవ్రతను ఇప్పటికైనా గ్రహించి ఎలాంటి భేష జాలకు వెళ్లకుండా జేపీసీని పక్కకు పెట్టయినా సరే ప్రజలు, వ్యాపార వర్గాల ప్రతినిధులతో నేరుగా చర్చించి ప్రజలకు ఆమోద యోగ్యమైన రీతిలో సమస్యకు పరిష్కారం చూపి పన్నుల భారాన్ని తగ్గించాలని సూచించారు. లేని పక్షంలో సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. సబ్బండ వర్గాలు రాజకీయాలకు అతీతంగా జేపీసీ ఇచ్చిన పిలుపు కాకుండా వారే ముందుకు వచ్చి స్వచ్ఛందగా టీ కొట్టు నుంచి కూరగాయల షాపులు, వ్యాపార, వాణిజ్య,బ్యాంకులు, విద్య సంస్థలన్నీ ముందుకు వచ్చి బంద్‌లో భాగస్వామ్యం కావడం సమస్య తీవ్రతకు అద్దం పడుతుందన్నారు. బంద్‌కు సహకరించిన వ్యాపార, వాణిజ్య, వర్తక,చిరు వ్యాపారులకు, విద్యాసంస్థల యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేపీసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి,మాజీ జెడ్పిటిసి లు దాసరి కళావతి,కొమ్ము నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తడక లింగం, ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షులు బద్దిపడగ నరసింహారెడ్డి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, కొంగరి వెంకట్ మావో, బండారి సిద్దులు, రాళ్లబండి నాగరాజు, చింతల బాబు,గూడెపు సుదర్శన్, ఆముదాల రంజిత్ రెడ్డి, బోయిని మల్లేశం, గూడ రాజిరెడ్డి, బండకింది అరుణ్ కుమార్, మిట్టపల్లి నర్సిరెడ్డి, పుట్ట రాజు, దాసరి శ్రీకాంత్,మంద మల్లారెడ్డి, ఎండి ఖాజా, గజ్జల సురేందర్, పోలోజు శ్రీహరి, గొర్రె శ్రీనివాస్, ఒగ్గు తిరుపతి, ఎర్రబోస్ అశోక్, ముస్త్యాల ప్రభాకర్, కమల పురం కృష్ణ, ఉప్పల రామకృష్ణ, బాలు పాల్గొన్నారు.

వల్లంపట్లలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ల ఫోరం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆలేటి రజిత యాదగిరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూళ్ల సత్య కళ ఉపసర్పంచ్ మనోహర్ పంచాయతీ కార్యదర్శి మహేందర్ కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ చెట్కూరి తిరుపతి, వార్డు సభ్యులు నారదాసు రాజు ,చెట్కూరి లావణ్య వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను భర్తరఫ్ చేయాలి

- బిజెపి నాయకుల డిమాండ్



నవతెలంగాణ-గజ్వేల్

పేపర్ లీకేజీలో ప్రభుత్వ బాధ్యత వహించాలని, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను భర్తరఫ్ చేయాలని సిద్దిపేట జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గురువారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పేపర్ లీకేజీతో సంబంధం లేనట్లు మాట్లాడుతున్నారని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్‌ను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. 1200 మంది అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని వారు పేర్కొన్నారు. పేపర్ లీకేజీ విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వారు కోరారు. శనివారం హైదరాబాద్ ఇంద్ర పార్క్ చౌరస్తాలో జరిగే నిరుద్యోగ మహాధర్నకు గజ్వేల్ నియోజకవర్గం నుంచి భారీగా తరలి వెళ్తామని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు ఎల్లురామిరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల చిత్ర పటాలకు క్షీరాభిషేకం



నవతెలంగాణ-కొండపాక

సర్ఫ్ ఉద్యోగులకు పే స్కేలు అమలు చేసినందుకు శుక్రవారం మండల కేంద్రం లోని కొండపాక మండల సమైక్య వద్ద సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత, కార్యదర్శి లావణ్య, కోశాధికారి లిఖిత, ఏపీఎం శ్రీనివాస్, బ్రహ్మచారి, యకూబ్, అశోక్, లింగం, సుల్తానా, బాల కిషన్, కవిత, జ్యోతి, లక్ష్మి, సుమలత, విజయ, స్వాతి, లక్ష్మి, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపీ చిత్ర పటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-తొగుట

భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శుక్రవారం మండలం వరదరాజు పల్లి గ్రామంలో రెడ్డి సామూహిక భవన నిర్మాణానికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తన సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం టపాకాయలు పేల్చి, స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు యాదిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, స్వామి గ్రామ కమిటీ అధ్యక్షుడు పులి బైరయ్య, రెడ్డి సంఘం అధ్యక్షులు తిరుపతి రెడ్డి నాయకులు శ్రీనివాస్, రమేష్, మహిపాల్ రెడ్డి, దేవయ్య,గనేష్, కిష్టారెడ్డి, కేశవరెడ్డి, కనకయ్య, సత్య లింగారెడ్డి, రాజు,సంతోష్, నర్సింలు,ఎల్లం,సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు

ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, కౌన్సిలరులు బోజు రమాదేవి రవీందర్, బొజ్జ హరీష్, చిత్తారిపద్మ, బోల్లి శ్రీనివాస్ ,ఐలేని శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలంలోని అక్కెనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆరెపల్లి మదిరె గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావాలని మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందించారు. ఎంపీటీసీ బెదురు తిరుపతి, ఆరెపల్లి గ్రామ పోచమ్మ తల్లి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి



నవ తెలంగాణ-మద్దూరు

రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టడం సీఎంగా కేటీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో దూల్మిట్ట మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, సీఎంగా కేటీఆర్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ బిజెపి నాయకులు ఓర్వడం లేదన్నారు ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను కార్యకర్తలు గడపగడపకు తీసుకువెళ్లాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మంద యాదగిరి మేక సంతోష్ కుమార్ చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్ రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి టిఆర్ఎస్ దుల్మిట్ట మండల అధ్యక్షురాలు కర్రె అరుణ మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్ ఉపాధ్యక్షులు ఇమ్మడి సంజీవరెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న ప్రభుత్వం

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బాగులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బాగులు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో గత మూడు సంవత్సరాల క్రితం సబ్ స్టేషన్ ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయి. గత సంవత్సరం క్రితం నూతనంగా ఏర్పడిన సబ్ స్టేషన్‌లో దొంగలు పడి ట్రాన్స్‌ఫార్మర్ను ధ్వంసం చేశారు. దీంతో సబ్ స్టేషన్ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి, ఎంపీ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు అధికారులకు ఆదేశించడంతో పనులు ప్రారంభం అయ్యాయి. 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుతో ధర్మారం, లక్ష్మీ నగర్, ఆరేపల్లి గ్రామాల రైతులకు ఎంతగానో మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు. సబ్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి గ్రామస్తులతో పాటు రైతులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు దుర్గారెడ్డి, గ్రామస్తులు రమేష్, నర్సింహారెడ్డి పలువురు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణలో విఫలమైన ప్రభుత్వం



నవతెలంగాణ-ములుగు

రాష్ట్రంలో పరీక్షల నిర్వహణలో పప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల బీజేపీ అధ్యక్షుడు పల్లె రమేష్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలలో ఆయన మాట్లాడారు. టిఎస్పిఎస్సి గ్రూప్ వన్ పరీక్షా నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిరుద్యోగుల పొట్టగొడుతూ ప్రశ్నాపత్రాలు అమ్ముకోవడం జరిగిందన్నారు. సిట్ ద్వారా ఎంక్వయిరీ కాకుండా సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలని కోరారు. దీనికి కారణమైన మంతిత్రి కేటీఆర్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మన్నె శ్రీనివాస్ మోర్చా జిల్లా కార్యదర్శి తలారి లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి అన్నే బోయిన యాదగిరి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్యాల స్వామి భూత్ అధ్యక్షులు రాజు, నాయకులు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు సహాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు పురుషుల పొదుపు సంఘం సభ్యుడైన వల్లపురెడ్డి చింతల లక్ష్మారెడ్డి (64)అనారోగ్యంతో మరణించాడు. శుక్రవారం దహన సంస్కారాల కొరకు సంఘం తరుపున రూ. 3 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు రాజపేట గోపాల్ మాట్లాడుతూ పురుషుల సంఘంలో సభ్యుడిగా నమోదైన వారు సామూహిక బీమా నిధి పథకంలో చేరితే ఎలాంటి మరణం సంభవించినా నామినీకి రూ.25వేల నగదును సహవికాస సంస్థ ద్వారా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆరె శ్రీనివాస్ గౌడ్, పాలక వర్గసభ్యులు భీంరెడ్డి లక్ష్మారెడ్డి, రాగుల మల్లేశం,గోనె సత్యనారాయణ, పిట్టల కనకయ్య, వల్లపురెడ్డి రాంచంద్రారెడ్డి, గణకుడు కోల రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

కంటి వెలుగును పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని ఆయన తెలిపారు కంటి వెలుగు కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా అద్దాలు తీసుకోవాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణు గోపాల్ రెడ్డి మాజీ జడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్ యూత్ మండలాధ్యక్షుడు బడుగు సాయిలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి

రాష్ట్ర నాయకులు పురం రవిముదిరాజ్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



ఆపదలో ఉన్న ప్రతి నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పురం రవిముదిరాజ్ సూచించారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన రాజు అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు. దాంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి చొరవతో రూ.1,02,500లు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరయ్యాయి. దాంతో శుక్రవారం లబ్దిదారునికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారుడు పాల్గొన్నారు.

మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలు



నవతెలంగాణ-నిజాంపేట

మల్కా చెరువులో మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలను జిల్లా మత్స్య శాఖ అధికారి రజిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కొత్త సభ్యత్వాలు, కొత్త సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిజాంపేట, రాయలాపూర్ సొసైటీలలో కొత్త సభ్యత్వాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వృత్తి నైపుణ్య పరీక్షలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్‌లో సామూహిక సీమంతాలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ 2వ సెంటర్‌లో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ గోదావరి, మాట్లాడుతూ 6 నెలల పిల్లలకు అన్నప్రాసన, 7 నెలల గర్భిణీ స్త్రీలకు సీమంతాలతోపాటు ఐదు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సిద్ధరాములు, గ్రామ సర్పంచ్ కవిత, అంగన్వాడీ టీచర్లు మంజుల,పద్మ,ఏఎన్ఎం రేణుక,వివో చంద్రకళ, గర్భిణీ స్త్రీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గాలికి వొదిలేసిన ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ నాయకులు జస్వంత్ రెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మంద నర్సింలు ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు జస్వంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, అదేవిధంగా నిరుద్యోగ భృతి, పేదలకు ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి రూ.5 లక్షలు, మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు కొండపాక విజయకుమార్, సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అజ్జర్, కృష్ణారెడ్డి, దేవేందర్, నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచ్, కార్యదర్శి పాత్ర ఎంతో కీలకం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి. అవార్డుకు ఎంపికైన సర్పంచులకు ఘన సన్మానం

నవ తెలంగాణ-నర్సాపూర్





గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌తో పాటు కార్యదర్శి పాత్ర ఎంతో కీలకమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాల అభివృద్ధిలో 9 అంశాలపై నిర్వహించిన సర్వేలో " జాతీయ పంచాయతీ అవార్డు"కు ఎంపికైన ఆయా గ్రామాల సర్పంచులను, ఎంపీటీసీలను, పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ కల్లూరి హరికృష్ణతో కలిసి ఎమ్మెల్యే మదన్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచులు ఎంతో కష్టపడి మంచినీటి సరఫరా, పారిశుధ్యం, హరితహారంలో మొక్కలు నాటడం, సీసీ రోడ్లు వేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడంలో క్రియాశీల పాత్రను పోషిస్తున్న సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు వారి హయాంలో చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. సీఎం కేసీఆర్ కలలు గన్న బంగారు తెలంగాణకు బాటలు వేస్తూ, గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన సూచించారు. గిరిజన తండాలను సీఎం కేసీఆర్ ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించారని, నూతనంగా ఏర్పడ్డ 84 గ్రామపంచాయతీలకు భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. అవార్డుకు ఎంపిక కానీ గ్రామాలను మరింత అభివృద్ధి చేసి జాతీయ పంచాయతీ అవార్డును రాష్ట్ర స్థాయిలో సాధించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. అవార్డు అందుకున్న వారిలో అల్లీపూర్, కొత్తపేట, రూప్ల తండా,రత్నాపూర్,తిమ్మాపూర్, చిన్నగొట్టిముక్కుల, పెద్దగొట్టిముక్కుల,గోమారం, సికింద్లాపూర్, బిజిలిపూర్,నవాబ్ పేట,గంగాయిపల్లి, మగ్దుంపూర్, పాంబండ,శభాష్ పల్లి, మల్లుపల్లి, గుండ్లపల్లి, కొంతాన్ పల్లి, దంతాన్ పల్లి సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులను సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల ప్రత్యేకాధికారి నర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు బానోత్ రవి నాయక్, మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్,ఎంపీడీఓ తిరుపతి రెడ్డి, కార్యాలయ సూపరిండెంట్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జీవన్, మంద స్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించాలి

ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట





గ్రామాల అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయిలో పోటీ పడాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాంపూర్ కోటిలింగాల సమీపంలో మండపంలో ఏర్పాటు చేసిన దీన్ దయాల్ ఉపాధ్యాయ సతత్ వికాస్ పురస్కార్ జాతీయ పంచా యతీ ఉత్తమ అవార్డులు ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత గ్రామ పంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్య దర్శులకు ప్రశంసా పత్రాల ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో మన గ్రామ పంచాయతీలు పోటీ పడా లని ఆకాంక్షించారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఈ పురస్కారాలు రావడం కొరకు పంచాయతీ కార్యదర్శులు సేవలు అభినం దనీయమని కొనియాడారు. ఇదేవిధంగా సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ సెక్రటరీలు కలిసికట్టుగా అభివృద్ధిలో సాధించినట్లైతే రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీ య స్థాయిలో అవార్డులు అందుకునే అవకాశం ఉందని సూచించారు. ఎంపీడీవో మాట్లాడు తూ వచ్చిన పురస్కారాలు మాకెంతో ఉత్సాహాన్ని చ్చాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. వచ్చే సంవత్సరం జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా అన్ని గ్రామ పంచాయతీలు తయారు చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తామని అన్నారు. కార్యక్రమానికి ముందు గురువారం ఉపాధి హామీ పనులు చేస్తూ మరణించిన జప్తిలింగారెడ్డిపల్లి కూలి బ్యాగరి ఉమ్మరాజుకు శ్రదంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించా రు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య,పీఏసీఎస్ చైర్మెన్ కన్నాయ గారి హరికృష్ణ రెడ్డి,ఎంపీడీవో శ్రీధర్, స్థానిక తహశీల్దార్ జాహిర్,ఏపీఓ కిషన్,ఏపిఎం మగ్దూం అలీ, ఈజీయెస్ టిఎలు, సర్పంచులు కొండల్ రెడ్డి, మంగ రేణుకా నర్సింలు,మల్లయ్య, వెంకటమ్మా, చంద్రం,ప్రేమల చంద్ర రెడ్డి, లీలదేవి వెంకటేశం,జ్యోతి మల్లారెడ్డి,మంజూల సత్యనారాయణ,బొడ్డు నర్సింలు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు, ఉపసర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు, మహిళ సంఘాల ప్రతినిధులు, ఫిల్డ్ అస్టెంట్లు,పారిశుద్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న సునీతా రెడ్డి

నవతెలంగాణ-కొల్చారం



కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సునీత రెడ్డిని ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, సావిత్రి రెడ్డి, వీరారెడ్డి, రెడ్డిపల్లి సాయిబాబా గౌడ్, కొడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచ్ మాధవి శ్రీశైలం, ఆయిలి నర్సింలు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-నర్సాపూర్



నవతెలంగాణ-కౌడిపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరా క్రాంతి పథంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేస్తూ జీవో నెంబర్ 11ను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఇందిరా క్రాంతిపథం ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు. జడ్పీటీసి బబ్యా నాయక్. ఇందిరాక్రాంతిపథం ఏపీఎం గౌరీ శంకర్, సీసీలు దేవి సింగ్, రవి , భాగ్య, ప్రవీణ, అకౌంటెంట్ మల్లేశం, ఆపరేటర్ సురేష్, తదితరులు ఉన్నారు

సర్ప్ ఉద్యోగులకు వేతనం పెంచినందుకు కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఐకెపి ఉద్యోగులు ఎమ్మెల్యే మదన్ రెడ్డి కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఐకెపి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల అభ్యున్నతి కోసం ఐకెపి ఉద్యోగులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాల అభ్యున్నతి కోసం రుణాలు పొందడానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సంగమేశ్వర్, సి ఎ రమేష్, నాగరాజు, శ్రీనివాస్, తదితరులున్నారు.

ఇంటర్ పరీక్షలకు ఒకరు గైర్హాజరు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎనిమిదో రోజు జరిగిన ఇంటర్ పరీక్షలకు ఒకరు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.కిషన్ తెలిపారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు 126 మందికి గాను 125 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

తెలంగాణకు శాపంగా మారిన బీఆర్ఎస్

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ శాపంగా మారిందని, నిరుద్యోగ యువతకు దక్కాల్సిన కొలువులను గులాబీ పార్టీ నాయకులు రాబందుల్లాగా అమ్ముకుంటున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు. టీఎస్‌పీఎస్సీ పరీక్షలు రాసిన నిరుద్యోగులకు రూ.1 లక్ష చొప్పున ప్రభుత్వం పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు అండగా భారతీయ జనతా పార్టీ నిలుస్తుందని చెప్పారు. నిరుద్యోగులకు మద్దతుగా 25న హైదరాబాదులోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన మా నౌకరీలు మాక్కావాలె నిరుద్యోగుల మహాధర్నాలో బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కోమిరె నరేష్, ఉడుత మల్లేశం, తొడుపునూరి వెంకటేశం, ఉమాపతి, అంబటిపల్లి శ్రీనివాస్, బందారం కనకరాజు, బొల్లవేని యాదగిరి, కెమ్మసారం సంతోష్, లక్కరసు కృష్ణ, మెతుకు శ్రీనివాస్, రాగారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండపాక



బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ (ఎం) తలపెట్టిన జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య పిలుపుని చ్చారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారా లను మోపుతుందన్నారు. దేశం అంటే ఆదానీ,అంబానీ సొత్తుగా మార్చే శారని దుయ్యబట్టారు. ఒక్క శాతం ఉన్న బడా కార్పొరేట్ల వద్ద 40శాతం సంపాద పోగు పడిందన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే ఈ జన చైతన్య యాత్ర 26వ తేదీన సిద్దిపేట జిల్లాకు వస్తున్నదని 27వ తేదీన శివం గార్డెన్స్ సిద్దిపేటలో భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ సభకు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కమిటీ సభ్యులు కొవ ఖరవెల్లి కనకయ్య, వెలకట్ట శాఖ సభ్యులు బర్మ కొమురయ్య, పెరుగు మల్లే శం, సింగపాక పోశయ్య, పెరుగు పోశయ్య, ఎర్రబోయిన యాదయ్య, మెరుగు నర్సింలు, కనకయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



బెజ్జంకి : ఈ నెల 27న జిల్లా కేంద్రంలోని శివం గార్డెనలో తలపెట్టిన సీపీఐ(ఎం)జన చైతన్య యాత్ర బహిరంగ సభలో కార్మికులు, మేదావులు, ప్రజా సంఘాల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హజరై విజయంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర కరపత్రాలను సీపీఐ(ఎం) నాయకులు ఆవిష్కరించారు.ఈ నెల 26న మండలంలోని దేవక్కపల్లి గ్రామానికి సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర చేరుకుంటుందని మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున హజరై ఘన స్వాగతం పలికాలని శ్రీనివాస్ కోరారు. సీపీఐ(ఎం) నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

వడ్డీ, రామ్‌తీర్థం గ్రామాల మధ్య రూ.1.43 కోట్లతో బీటీరోడ్డు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని వడ్డీ - రామ్ తీర్థం గ్రామాల మధ్య 2.6 కిలోమీటర్ల దూరానికి గానూ రూ.కోటి 43 లక్షల నిధులతో బీటీ రోడ్డు పనులు జరుగు తున్నాయని ఆర్అండ్‌బి ఏఈ సంధ్యారాణి ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డు గుంతలమయంగా మారడంతో ఇన్ని రోజులు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. బీటీ రోడ్డు పనులు ప్రారంభం అవ్వడంతో ఇక వారికి ఆ ఇబ్బందులు తప్పుతాయన్నారు. రోడ్డు పడుతుండడం పట్ల కాగా స్థానిక గ్రామాల ప్రజలు, వాహనచోదకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కంటి అద్దాలు పంపిణీ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలో మొగ్గుంపల్లి గ్రామంలో శుక్రవారంకంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో కంటి కంటి పరీక్షలు చేసుకున్న వారికి అద్దాలు అందించే కార్యక్రమాన్ని సర్పంచ్ అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండే ప్రభుత్వం అన్నారు. కంటి సమస్యలతో బాధపడే వారికి ఒక్క రూపాయి ఖర్చులేకుండా ఉచితంగా పరీక్షలతో పాటు అద్దాలు, మందులను కూడా అందజేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాయికాడి సంగమేశ్వర్, గ్రామ అధ్యక్షుడు జంషీద్, వైద్యా సిబ్బంది వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మీర్ఖాన్‌పేట్‌కు జాతీయ పురస్కారం

నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని మొదటి గ్రామంగా మీర్ఖాన్‌పేట్‌కు ఉత్తమ గ్రామపంచాయతీగా జాతీయ పురస్కారానికి ఎంపిక అవ్వడం పట్ల స్థానిక గ్రామ సర్పంచ్ నీరుడి భాగ్యలక్ష్మి రవి, ఉప సర్పంచ్ శివరాంపల్లి లక్ష్మీ, భూమయ్య అధికారులు, ప్రజాప్రతితులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఈ అవార్డును అందు కున్నారు. పంచాయతీ కార్యదర్శిని, సర్పంచ్‌ని, ఉప సర్పంచ్‌ను, వార్డు సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోనే పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, నర్సరీలో మొక్కల పెంపకం వంటి అభివృద్ధి పనుల్లో మీర్ఖాన్‌పేట్ ముందుడడం వల్ల ఈ అవార్డు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం చైర్మన్ రామ్ సింగ్ ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య జడ్పిటిసి నరసింహారెడ్డి . వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి.ఎంపీఓ శ్రీనివాస్ .గ్రామ వార్డు మెంబర్లు నాందేవ్. కురుమ మల్లేశం .తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తేదీనే వేతనాలివ్వాలి





నవతెలంగాణ-సంగారెడ్డి, కొండపాక

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల వేతనాలు ఒకటో తేదీనే చెల్లించాలని, ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న బిల్లులన్నింటిని వెంటనే విడుదల చేయాలిని, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల మూడు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంగారెడ్డి, సిద్ది పేట కలెక్టరేట్‌ల ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సంగారెడ్డి జిల్లా ట్రెజరీ అధికారి కవితా కుమారి, సిద్దిపేట ఖజానాధికారి బి. బాలరాజుకి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో యుఎస్‌పిసి రాష్ట్ర నాయకులు టి. లక్ష్మారెడ్డి, వై.జ్ఞాన మంజరి, జిల్లా నాయకులు కే. అశోక్, నాగారం శ్రీనివాస్, బి. సాయిలు, అనుముల రామచందర్.. సిద్దిపేటలో జిల్లా స్టీరింగ్ సభ్యులు ఎస్కే.వలీ అహ్మద్, జి.తిరుపతిరెడ్డి మరియు టీ. రాజిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల జీతాలు నెల మొదటి రోజు వేయకుండా 12, 13 రోజుల తర్వాత వేస్తుండడం వల్ల బ్యాంకు లోన్‌లు, ఈఎంఐలు చెల్లించడం ఇబ్బంది అవుతున్నదన్నారు. పిల్లల ఫీజులు ఇతర అవసరాల కోసం నానా అవస్థలు పడుతున్నామని.. ఆలస్యం కావడంతో ఫైన్లు కూడా కట్టాల్సి వస్తుందన్నారు. అందుకని నెల మొదటి రోజే వేతనాలు ఇవ్వాలన్నారు. అదే విధంగా జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, లోన్స్ టిఎస్జిఎల్ఐ ఫైనల్ సెటిల్మెంట్స్, లోన్స్ ,మెడికల్ బిల్స్ అన్ని నెలల తరబడి ఆలస్యం అవుతున్నాయన్నారు. అదేవిధంగా ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల వేతనాలు గత మూడు నెలలుగా ఇవ్వకపోవడం చాలా అన్యాయమన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు పిఆర్‌సి ఏరియర్స్ ఇప్పటివరకు ఇవ్వకపోవడం ఇలా బాధాకరమని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు టోకెన్ అయినా తేదీకి అనుగుణంగా వెంట వెంటనే విడుదల చేయాలన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే మార్చి 28న చలో హైదరాబాద్ నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. సంగారెడ్డిలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పి. శ్రీనివాసరావు, లక్ష్మయ్య యాదవ్, బి. సాయితేజ, సోమశేఖర్, శామయ్య, ఎండి. లతీఫ్, బి. అరుణ శ్రీ, రాజు రెడ్డి, సంయోద్దీన్, సంజీవయ్య, కృష్ణం రాజు, మల్లికార్జున్, అనురాధ, ప్రశాంతి, జగన్మోహన్ భవాని, నిరూప రాణి, నాజర్ పటేల్, విజయలక్ష్మి, జీవన్ రావు, కమరుద్దీన్, సింహాచలం, సంతోష్ కువార్, బుచ్చ య్య, నరేందర్, రవీందర్, శశికళ, రాధా, సిద్దిపేటలో స్టీరింగ్ కమిటీ సభ్యులు టీ. యాదగిరి, మల్లిఖార్జున్, చంద్రభాను, భాస్కర్ రెడ్డి, గిరిబాబు, శివలింగం, కనకరాజు, శివాజీ, కిష్టయ్య ,రజని, ఏసుమని, ఉమారాణి, అరుణ, మల్లయ్య, శివాజీ, రాంచంద్రం, రాములు, శ్రీనివాస్, కనకయ్య, గణేష్ రెడ్డి, తిరుపతి, రాధాకృష్ణ, నర్సిహ్మారెడ్డి, నర్సింలు, సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్మిక సంఘర్ష ర్యాలీ జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ, కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ సిద్దిపేట ముస్తాబాద్ చౌరస్తాలో శుక్రవారం సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాముని గోపాల్ జీపు జాతాను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కోడ్‌లను తీసుకువచ్చి పెట్టుబడుదారులకు , కార్పొరేట్ శక్తులకు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఫలితంగా కార్మిక వర్గం తమ హక్కులు కోల్పోయి కనీస వేతనాలకు నోచుకోక పెరిగిన ధరలతో జీవితాలను వెళ్లదీయలేక అర్ధాలతో జీవించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని.. ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మిక చట్టాల అమలుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాలు హమాలి,రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని దివాలా తీస్తూ ఉన్న వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా చట్టాలను తీసుకు వచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని వ్యవసాయం కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తే ప్రజల ఆహార భద్రత కూడా మొక్కువాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని పెట్టిన పెట్టుబడికి రెండింతలు ధర కల్పించాలని, ఎరువుల, పురుగు మందుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి చట్టానికి బడ్జెట్లో నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నదన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనిని ప్రారంభించాలని.. పని దినాలను 200 రోజులకు పెంచాలని రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసే 18 రకాల నిత్యవసర వస్తువులు పేదలకు అందించాలని మెరుగైన విద్యా,వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు.ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక సంఘర్ష యాత్రకు జిల్లా నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, నాయకులు మామిడాల కనకయ్య, మద్దెల అంజయ్య, మాధవ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని అండూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన దొంతి మల్లయ్య అనే వృద్ధుడికి శుక్రవారం దళిత నాయకుడు, తెలంగాణ మాల మహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీరుడి వీరా స్వామి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. వైద్య ఖర్చుల నిమిత్తం వృద్ధుడికి అండగా నిలిచినట్లు వీరస్వామి పేర్కొన్నారు. సాయం అందించినందుకు మల్లయ్య దంపతులు వీరస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.



ఉపాధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్

మం డలంలోని మీరుఖాన్‌పెట్ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభమైనట్టు ఒకటో వార్డు మెంబర్, కల్హేర్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కూలి నాందేవ్ తెలిపారు. ఈ సందర్భంగా నాందేవ్ మాటాడుతూ.. గ్రామంలోని జాబు కార్డు కలిగిన ప్రతీ ఒక్కరు ఉపాధి హామీ పనికి రావచ్చునన్నారు. ప్రభుత్వం కలిగిస్తున్న ఉపాధి హామీ పనిని ప్రజలు సద్వినియోగపర చుకోవాలన్నారు. బొక్క లచ్చమ్మ భూమయ్య, కురుమ అంజయ్య కూలి వెంకయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

నవతెలంగాణ-జిన్నారం

వేసవి కాలంలో ప్రజలు దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాల ఏర్పాటు అని మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నీలం సంజీవలు అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో నీలం శ్రీలతా నర్సింలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. సామాజిక సేవతో కూడిన స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు చేపడుతున్న పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ నీలం సంజీవ, శ్రీలతా నర్సింలు, జిన్నారం గ్రామ పంచాయతీ కోఆప్షన్ నెంబర్ శ్రీనివాస్ గౌడ్, గోపగోని గోపి గౌడ్, బ్రహ్మేంద్ర గౌడ్,మున్ని నరసింహులు, నీలం నర్సింలు, జగంపేట మేస్త్రి సాయిలు, ఆంజనేయులు, వీరస్వామి, పలువురు స్థానిక గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కల్హేర్

గ్రామీణ ప్రాంతాలలో సంపూర్ణ అంధత్వ నివారణ కోస రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. సిర్గాపూర్ మండలంలోని సుల్తానాబాద్ (నల్లవాగు) గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు క్యాంపు శిబిరాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం రిజిస్ట్రేషన్ కంటి అద్దాలు పంపిణీ పరీక్షల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్లో ట్యాబ్ 1.ట్యాబ్2 లో వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ శిబిరాల్లో ఉచితంగా పరీక్షించడమే కాకుండా కండ్లద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేసస్తున్నామన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. అనంతరం కంటి వెలుగు క్యాంపు గురించి స్థానిక గ్రామ ప్రజలను అడిగి తెలు సుకున్నారు. క్యాంపు మెడికల్ ఆఫీసర్ అరవింద్, పిహెచ్ఎన్ నిర్మల, మండల హెల్త్ సూపర్వైజర్ సుగుణ, ఆర్థమాట్రిస్ట్ లక్ష్మీ నారాయణ, ఎంపీహెచ్ఏలు రామ్ చందర్, తా రాసింగ్, పీహెచ్‌సి డిఈఓ మీనా, క్యాంపు డీ ఈఓ ప్రవీణ్, ఏఎనెఎంలు. కృష్ణవేణి, పుష్ప లత, గంగమణీ, ఆశా కార్యకర్తలు లక్ష్మి, కళావతి, స్వప్న, అంగన్వాడీ కార్యకర్త యాదమ్మ తదిత రులు పాల్గొన్నారు.

బిల్లులు సకాలంలో చెల్లించండి

నవతెలంగాణ-న్యాల్‌కల్

కొత్తూరు (బి) చెరుకు ఫ్యాక్టరీ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని చెరుకు రైతు లు వాపోతున్నారు. చెరుకు క్రషింగ్ ముగిసి నెలలు గడుస్తున్నా యాజనమాన్యం బిల్లులు చెల్లిం చడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపి స్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి బిల్లులు చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అందరి సహకారంతోనే నేషనల్ అవార్డులు

సర్పంచ్ బడికోలు మాదవరెడ్డి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామ ప్రజలు యూత్ నాయకులు కార్యకర్తలు అందరి సహకారంతోనే తమ గ్రామానికి రెండు నేషనల్ పంచాయతీ అవార్డులు వచ్చినట్టు మండలంలోని పోతారం గ్రామ సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో గ్రామ పంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యా పంచాయత్ వికాస్ పురస్కార్ అవార్డులకు మండలంలో మొత్తం 17 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 13 గ్రామ పంచాయతీలు అవార్డులకు ఎంపికయ్యాయి, ఎంపికైన గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎంపిక చేసిన పంచాయతీలకు స్థానిక ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. పోతారం గ్రామం పారిశుద్ధ్యంలో, పరిశుభ్రతలో ముందంజలో ఉంది. దాంతో పోతారం గ్రామానికి క్లీన్ అండ్ గ్రీన్, సోషల్ సెక్యూర్డ్ అవార్డులు వచ్చాయి. దాంతో గ్రామ సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే గ్రామపంచాయతీలు తొందరగా అభివృద్ధి చెందాయని తెలిపారు. తమ గ్రామానికి అవార్డు రావడానికి గ్రామ ప్రజలతో పాటు జడ్పీ చైర్మన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీ చింతల శ్రీలత ఆనంద్, పాటు గ్రామ వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ వీరేశం, కార్యదర్శి రజిత, యూత్, పార్టీ కార్యకర్తల పూర్తి సహకారం ఉండడంతోనే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయగలిగినట్టు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి



నవ తెలంగాణ-గజ్వేల్

పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పట్టణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్, గజ్వేల్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మన్నే శేఖర్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు, మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఒక్క పారిశుద్ధ్య కార్మికుడు జీతం రావడం లేదని గ్రామ పంచాయతీలో ఉరి వేసుకుని చనిపోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ బండారు మహేష్, బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్ యాదవ్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అఖిలభారత యాదవ మహాసభ అర్బన్ మండల నూతన కమిటీ

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

అఖిల భారత యాదవ మహాసభ సిద్దిపేట అర్బన్ మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ ఆధ్వర్యంలో కమిటీని నియమించినట్టు అర్బన్ మండల నూతన అధ్యక్షులు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. మండల కమిటీ నూతన అధ్యక్షులుగా చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా బైరి కొమురయ్యయాదవ్, బీరం ఎల్లయ్యయాదవ్‌లను, ప్రధాన కార్యదర్శి గా ఎం కొమురయ్య యాదవ్ ను సహాయకార్యదర్శిగా పి.నర్సింలు యాదవ్‌ను, కోశాధికారిగా ఎం మల్లేష్ యాదవ్ ను, కార్యవర్గసభ్యులుగా జంపల్లి యాదగిరి యాదవ్, ఎం రాములు యాదవ్, పి మల్లేష్ యాదవ్, ప్రశాంత్ యాదవ్‌లను ఎన్నుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దుగ్యని ఐలయ్యయాదవ్, రాజబోయిన పర్శరాములు యాదవ్. శ్రీశైలం యాదవ్ , మరియు ఉపసర్పంచ్‌లు సంతోష్ యాదవ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

తూప్రాన్‌లో తైబజార్ వేలం పాట వాయిదా

తైబజార్‌పై ఆసక్తి చూపని వ్యాపారులు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)





తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించే తైబజార్ వేలం పాటకు అభ్యర్థులు కరువయ్యారు. కేవలం ఇద్దరు తైబజార్‌కు, మరో ఇద్దరు పశువుల వేలం పాటకు హాజరయ్యారు. మున్సిపల్ కావడంతో ఇక్కడికి వచ్చే వ్యాపారుల నుంచి వసూలు చేయాల్సిన రూపాయల లీస్టును చదివి వినిపంచడంతో పాటు గూడ్స్ వాలహనాలు, ఇసుక, ఇటుక, సిమెంట్ లోడ్‌లు తీసుకువచ్చే వాహనలకు తైబజార్ వసూలు చేయవద్దని మున్సిపల్ కమీషనర్ ఆదేశాలు ఇచ్చారు. దాంతో గతంలో కంటే వేలం పాటను తక్కువగా పాడడంతో వేలం పాటను వాయిదా వేస్తున్నట్టు మున్సిపల్ కమీషనర్ పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపల్‌లో గత సంవత్సరం తైబజార్‌కు రూ.27.20 లక్షలకు పోగా ఈ సంవత్సరం ఇతర వాహనాలను తైబజార్ నుంచి తీసేయడంతో రూ.4 లక్షలను తగ్గించి వేలం పాటను ప్రారంభించారు. తైబజార్ వేలం పాటకు ఇద్దరు అమ్మృత, దస్తగిరిలు మాత్రమే హాజరుకావడంతో కేవలం రూ.17.50 లక్షలకు మాత్రమే వేలం పాడగా మున్సిపల్ టార్గెట్ రాకపోవడంతో మున్సిపల్ కమీషనర్ తైబజార్ వేలం పాటను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం పశువుల వేలంకు కూడా ఇద్దరు మ్యాకల శ్రీనివాస్, చాడ రాములు మాత్రమే హాజరయ్యారు. పశువుల వేలం గత సంవత్సరం రూ.2.70 లక్షలు కాగా ఈ సారి కేవలం రూ.1.80 లక్షలకు మాత్రమే పాడారు. దాంతో ఈ వేలం పాటతో పాటు తైబజార్ వేలం పాటను తిరిగి సోమవారం రోజు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇదే తూప్రాన్ గ్రామపంచాయతీగా ఉన్నపుడు తైబజార్ కానీ పశువుల వేలంకు కానీ పదుల సంఖ్యలో పోటీ ఉండేది. మున్సిపల్ అయిన తరువాత వేలం పాటపై ఆసక్తిని కనబరచడంలేదు. ఇందుకు వేలంలో దక్కించుకున్నా డబ్బులను కూడా వసూలు చేయలేని పరిస్థితిలో నష్టం వస్తుండడంతోనే వేలం పాటకు ముందుకు రావడంలేదని వారు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మామిడి వెంకటేశ్, మున్సిపల్ మేనేజర్ రఘు, దుర్గయ్యలతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లుల నిధులు విడుదల చేయాలి



నవతెలంగాణ-చేగుంట

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను మార్చి 31 లోగా విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేగుంట ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2022 నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులైన 8నెలల పిఆర్సి ఎరియర్స్, సిపిఎస్ డిఎ ఎరియర్స్, పింఛన్ బకాయిలు, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, జిపిఎఫ్ లోన్లు, టి ఎస్ జి ఎల్ ఐ లోన్లు, సప్లమెంటరీ వేతనాల బిల్లులు, సంపాదిత సెలవుల బిల్లులు, ఉపాధ్యాయుల వేతన బిల్లులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బిల్లులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ బకాయిల బిల్లులన్నీ ట్రెజరీలో మంజూరు అయినప్పటికీ గత 6 నెలల నుంచి సంవత్సరం క్రిందటి వరకు సంబంధించిన బిల్లుల బకాయిలు నేటికీ వారి ఖాతాలలో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సంవత్సరం మరొక వారం రోజుల్లో ముగుస్తున్నందున వెంటనే నిధులను విడుదల చేయాలని డిమాండ చేశారు. అన్ని రకాల బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేసి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్, చేగుంట తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, బాల్ శెట్టి రేఖ, తపస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, రమేష్, సుధాకర్ రెడ్డి, సుమతి, ప్రశాంత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు సినిమా అద్భుతం

మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ తిరుమల టాకీస్‌లో శుక్రవారం ఇట్లు సినిమా విడుదల సంతోషంగా ఉందని, చిత్రం అద్భుతంగా ఉందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం స్థానిక తిరుమల టాకీస్ లో పలువురు కౌన్సిలర్‌తో కలిసి సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక నటీనటులు నిర్మాతలతో నూతన దర్శకులు రోషిరెడ్డి దర్శకత్వం వహించి గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించి విడుదల చేయడంతో సక్సెస్ అయిందన్నారు. దర్శకుడు రోషి రెడ్డిని అభినందించారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాలతో పాటు సినిమా రంగాల్లో కూడా ముందుందని ఇట్లు సినిమా సక్సెస్‌తో తేలిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, ఇట్లు సినిమా దర్శకులు రోషి రెడ్డి నిర్మాత పూదరి రాజ గౌడ్, నాయకులు అయిత సత్యనారాయణ, తుమ్మ శ్రీనివాస్,చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడే ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ధర్నా

నవతెలంగాణ-నిజాంపేట



తెలంగాణ వస్తే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఇంటింటికి ఒక ఉద్యోగం అని తెలంగాణ ప్రజల్ని మభ్యపెడుతూ కల్లబొల్లి మాటలు చెబుతూ ఈ ప్రభుత్వం ప్రజల్ని ఇంకా మోసం చేస్తూనే ఉందని నిజాంపేట మండల బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్. అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలకు టీఎస్ పి ఎస్ సి నోటిఫికేషన్ వేస్తే నిరుద్యోగులు లక్షలు ఖర్చు పెట్టి శిక్షణ పొందారన్నారు. పేపర్ లీక్ చేసి అభ్యర్థుల నోట్లో మట్టి పోశారన్నారు. ఈ లీకేజికి కేటీఆర్‌ని బాధ్యున్ని చేసి మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలన్నారు. అలాగే లీకేజీలకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లీకేజీ బాధ్యులను శిక్షించాలని 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు మండలం నుంచి నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

గట్ల మల్యాలలో అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-నంగునూరు



ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నంగునూరు మండలంలోని గట్ల మల్యాల గ్రామంలో డాక్టర్ అంజలి రెడ్డి ఆధ్వర్యంలో టీబీక్షయ వ్యాధుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, వైస్ ఎంపీపీ రేణుక వేణుగోపాల చారి, ఏఎన్ఎం హిమ బిందు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ హేమరాజ్ సింగ్‌కు పరామర్శ

నవ తెలంగాణ-దుబ్బాక



హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో గుండె సంబంధిత చికిత్స పొందుతున్న దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.హేమరాజ్ సింగ్‌ను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు.

ప్రాజెక్టుల నిర్మాణంతో ఎండాకాలంలో జలకల

ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమలరెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణంతో ఎండాకాలంలో కూడా జలకల కనిపిస్తుందని ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమలరెడ్డి అన్నారు. శుక్రవారం మర్కుక్ లోని కొండపోచమ్మ ప్రాజెక్టును ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో కొండపోచమ్మ, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంతో ఈ ప్రాంతమంతా జలకల కనిపిస్తుందన్నారు. కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తుండడంతో రైతులంతా వరి పంట సాగు చేస్తున్నారని, ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలు కనిపిస్తున్నాయన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు అంత కలియతిరిగిన ఆయన పంపు హౌస్ ను కూడా పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట ఏ పి డి ఓబులేష్, ఎంపీడీవో శ్రవణ్, తాసిల్దార్ భాగ్యరేఖ, ఈ సి రాజు, నీటి పారుదల శాఖ అధికారులు తదతరులున్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సీఐ

నవతెలంగాణ-చేర్యాల



మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం సీఐ సత్యనారాయణ రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్ష జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పరీక్షల కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.

మల్లన్నసాగర్ ప్రాజెక్టును సందర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్

నవతెలంగాణ-తొగుట



మల్లన్నసాగర్ ప్రాజెక్టును ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం మండ లంలో నిర్మాణం చేసిన మల్లన్నసాగర్ ప్రాజెక్టును ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డి పరిశీలించా రు.ప్రాజెక్టు నిర్మాణం వివరాలు ఇరిగేషన్ అధికా రులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మల్లన్నసాగర్ డిఈ దయాకర్,ఇరిగేషన్ ఏఈ మాల్లోజి,నాగరాజు,తహశీల్దార్ మహమ్మద్ జహీర్, ఆర్ఐ అశోక్ రాజు తదితరులు ఉన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-మద్దూరు



మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ శుక్రవారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ కార్పొరేషన్ నుండి నాలుగు యూనిట్లు ఉండగా ఒకటి రెండు లక్షలు మూడు లక్షల చొప్పున నాలుగు యూనిట్లు ఉన్నాయని ఆయన తెలిపారు మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎస్ బి ఐ దూల్మిట్ట నుండి ఫీల్డ్ ఆఫీసర్ నాగేంద్ర ఎస్ బి ఐ చేర్యాల నుండి ఫీల్డ్ ఆఫీసర్ గణేష్ మద్దూరు ఏపీజీవీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ లు వచ్చి ఇంటర్వ్యూలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు మొత్తం 93 మంది దరఖాస్తు చేసుకోగా ఇంటర్వ్యూలకు 79 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు

తై బజార్ వేలం రూ 7.55 లక్షలతో ఖాసీం కైవసం



నవ తెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో ప్రతి శనివారం సంత నిర్వహిస్తారు ప్రతిరోజు మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్న తూప్రాన్ నుంచి ఎన్నో వ్యాపారానికి సంబంధించిన వాహనాలు సరుకులు లోడింగ్ అన్ లోడింగ్ చేస్తూ ఉంటాయి. అందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తై బజార్ వేలంపాట శుక్రవారం సర్పంచి అమ్మద భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. గత సంవత్సరం రూ 7 లక్షలు 10 వేలు 500 పొగ ఈ సంవత్సరం ఏడు లక్షల 55 వేల రూపాయలతో కాశీం కైవసం చేసుకున్నాడు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 45 వేల రూపాయలు అత్యధికంగా తై బజార్ వేలం పెరగడంతో గ్రామపంచాయతీకి లాభం చేకూరింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బలరాం రెడ్డి బిల్ కలెక్టర్ మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు వార్డు మెబర్లు పాల్గొన్నారు

ఉప సర్పంచ్ అవిశ్వాస తీర్మనంపై ఎన్నిక నిర్వహణ

నవతెలంగాణ-కొండపాక

కుకునూర్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ జనగామ బాల గౌడ్ పై ఏడుగురు సభ్యులు అవిశ్వాస తీర్మానం ఫిబ్రవరి 24 తేదీన గజ్వేల్ ఆర్డీవోకు ఇవ్వగా పరిశీలించి ఈనెల మార్చి 3 న నోటిఫికేషన్ జారీ చేసి మార్చి 24 తేది న ఎన్నిక నిర్వహించనట్లు ప్రకటించారు. అందులో భాగంగా శుక్రవారం గజ్వేల్ ఆర్డిఓ విజేందర్ రెడ్డి సమక్షంలో ఎన్నిక నిర్వహించారు కాని ఫలితం ప్రకటించలేదు . కోర్డు ఆంక్షలు ఉన్నందున ఫలితాలు వెల్లడించలేదు అని ఆర్డిఓ విజేందర్ రెడ్డి తెలిపారు.వచ్చె నెల 6న కోర్టు లో కేసు ఉన్నందున అప్పటి వరకు ఫలితం వెల్లడించ మని తెలిపారు.

ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలి





నవతెలంగాణ-తొగుట

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని సర్పంచ్ తోయేటి ఎల్లయ్య అన్నారు.శుక్రవారం మండ లంలోని గోవర్ధనగిరి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కంటి సమస్యలు పరిష్క రించేందుకు కంటి వేలుగు పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి మనిషికి ముఖ్యమైన అవయవా లు కండ్లు అన్నారు.గ్రామీణ ప్రాంతాలల్లో చాలా మంది పెద ప్రజలు కంటి సమస్య తో బాధపడుతు న్నారని,అలాంటి వారికి ఇబ్బందులు లేకుండా కంటి వెలుగు పరీక్షలు చేయిస్తున్నారని అభిప్రా యం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,కంటి శిబిరం వైద్య అధికారి కిరణ్ కుమారి,అప్తో మెట్రిస్ట్ పి.సాయి,డాటా ఎంట్రీ ఆపరేటర్ యెస్. జ్యోతి,ఏఎన్ఎం సిహెచ్.స్వప్న,ఆశా కార్య కర్తలు పి.జ్యోతి,డి.లక్ష్మి, బి.నవీన,ఏ.స్వరూప,ఈ.శ్వేతా, పి.బాల్ లక్ష్మి,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా కంటి అద్దాలను పొందాలని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మాసాయిపేట మండల పరిధిలో బొమ్మరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో స్థానిక సర్పంచ్ శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఎంపీటీసీ నవరీత డాక్టర్ శిరీష కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తెలంగాణ ప్రజల కంటి చూపు బాగుండాలనే సదుద్దేశంతో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారన్నారు ఈ కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వాములై కండ్లను క్షుణ్ణంగా పరీక్షించుకొని కంటి అద్దాలు ఉచితంగా పొందాలని సూచించారు ఎవరికైనా ఆపరేషన్ అవసరం ఉంటే సంబంధిత ఆసుపత్రికి వెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించుకొని ఉచితంగా మందులను పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేష్ మాసాయిపేట సర్పంచ్ బలుసుదన్ రెడ్డి నాసానిపల్లి సర్పంచ్ పెంటయ్య నాయకులు కంటి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ లీకేజ్ తో నివాస పూరి గుడిసె దగ్ధం



నవతెలంగాణ-వెల్దుర్తి

గ్యాస్ సిలిండర్ లీకేజీ తో నివాస పూరి గుడిసే దద్దమైన సంఘటన శుక్రవారం మండల పరిధిలో ఆరెగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి ఆరెగూడెం గ్రామానికి చెందిన మెరుగు ప్రభాకర్ నిరుపేద కుటుంబంతో నివాస పూరిగుడిసెను ఏర్పాటు చేసుకొని కాలం వెళ్లదీస్తున్న క్రమంలో అకస్మాత్తుగా గ్యాస్ లీకేజీ తో మంటలు చెలరేగి నివాస పూరి గుడిసె దగ్ధమైందన్నారు. ఇరుగుపొరుగువారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే పూర్తిగా దగ్ధమైనదని తెలిపారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ నాగరాజ్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు నివేదికలను పై అధికారులు పంపిస్తామన్నారు గ్రామ సర్పంచ్ పాలవంచ శేఖర్ గ్రామస్తులతో కలిసి పరిశీలించి సర్వం కోల్పోయిన ప్రభాకర్ కు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని అంగన్వాడి టీచర్ పిట్ల రేణుక అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాలగొంది గ్రామంలో అంగన్వాడి సెంటర్ రెండులో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లో వచ్చెనేల 3వతేది వరకు పోషణ పక్షం నిర్వహించడం జరుగుతుంది అని బాలింతలు గర్భవతులు పిల్లలు అంగన్వాడి కేంద్రం నుంచి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు ఏఎన్ఎం నిర్మలదేవి ,ఆశా వర్కర్లు రేణుక , లలిత, తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవ తెలంగాణ మిరు దొడ్డి

ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక పరామర్శించారు. శుక్ర వారం మిరుదొడ్డి మండల కేంద్రంలో అంజాగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని కత్తి కార్తిక బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దని తామంతా అండగా ఉన్నామని భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబానికి చెందిన అంజాగౌడ్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలపడంతో పాటు బియ్యం అందజేశారు. అనంతరం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విన్నవించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు సామాన్యుడి నడ్డి వీరిచే విధంగా నిత్యవసర ధరలు పెంచడం జరుగుతుందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం లింగుపల్లి గ్రామంలోని కర్రే భూమవ్వ మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూమా గౌడ్, భూపాల్ గౌడ్, దేవి రెడ్డి, సాయి తేజ, పలువురు పాల్గొన్నారు.

బాలసాహిత్యం సదస్సు -సమాలోచనలో పాల్గొన్న సిద్ధిపేట బాలసాహిత్యకవులు

నవ తెలంగాణ - సిద్దిపేట

మానేరు రచయితల సిరిసిల్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బాలసాహిత్యం సదస్సు - సమాలోచనలో సిద్ధిపేట బాలసాహిత్య కవులు పాల్గొన్నారు. కేంద్రం సాహితీపురస్కార గ్రహిత పత్తిపాటి మోహన్ బాలసాహిత్యం వారిచే రూపొందించిన పుస్తకాలు జయహెూ బాలసాహిత్యం , చందమామ రావే, ఆకుపచ్చని పాట, వెన్నముద్దలు, బాలలతాతబాపూజీ, సినారేకథ , అఆ ఇఈ మొదలైన బాలల పుస్తకాల పై పత్రసమర్పణ జరిగింది. కవులు, రచయితలు బాలసాహిత్యం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో కవులు జగన్నాథం, భాస్కర్, శ్రీధర్, గరిపెల్లిఅశోక్ కుమార్, ఎన్నవెళ్ళి రాజమౌళి, పెందోటవెంకటేశ్వర్లు, మిట్టపల్లి పరశురాములు, మహెందర్ రెడ్డి పాల్గొన్నారు.

బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

నవ తెలంగాణ-మిరు దొడ్డి

గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం సకాలంలో అందించాలని డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు శుక్రవారం అక్బర్ పేట భూంపల్లి మండలం లో ని భూంపల్లి గ్రామంలో అంగన్వాడి పోషక పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ అధికారి చంద్రకళ పాల్గొని మాట్లాడారు.ప్రైమరీ స్కూల్ లో ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పెట్టడం జరిగిందిఅన్నారు.ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచర్లు మరియు ఎంపిటిసి ఉమారాని-బలాగౌడ్ పర్స స్వామి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన జీళ్ల కనకవ్వ గుండెపోటుతో ఇటీవల మృతి చెందారు. ఆమె కుమారుడైన సంజీవ్ ను పదో తరగతి మిత్ర బృందం శుక్రవారం పరామర్శించారు. అనంతరం వారంతా కలిసి రూ.31 వేల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం జీల్ల కుమారస్వామి, మిట్టపెల్లి రవి, పెసరు శ్రీకాంత్, నారదాసు ఈశ్వర్, ధరావత్ తిరుపతి, లావుడ్య తిరుపతి, ముద్రకోల రాకేష్, లావుడ్య రమేష్, మార్క రాజు, గంగారపు శ్రీనాథ్, మిట్టపెళ్ళి శ్రీనివాస్, గుడికందుల వేణు, గుర్రం కమలాకర్, తోందురు ప్రమోద్, జాగీరు విక్రమ్, మంద రాజు, లావుడ్య రాజు, కుందెన బిక్షపతి, మంద మహేందర్, మౌటం సారయ్య, బురవేని మధు, జిళ్ళ రమేష్, సూరంపెల్లి మహేష్, బండి నవీన్,గుంటి అశోక్,దేవునూరి రాజు, మిట్టపెల్లి శ్రీనివాస్, కిన్నెర ప్రవీణ్,అమరగొండ శ్రీనివాస్, బావు శ్రీనివాస్, రాపర్తి రాజు, ఎదు రమేష్ పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌లకు అవమానం

నవతెలంగాణ నర్సాపూర్

తెలంగాణ ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డుల ప్రధానం ప్రధానోత్సవ కార్యక్రమానికి ఉపసర్పంచ్ పిలవకుండా అవమానపరిచారని నర్సాపూర్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్ గౌడ్ మండిపడ్డారు శుక్రవారం ఆయన నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు గ్రామాల్లో అభివృద్ధిలో సర్పంచ్ కార్యదర్శులతోపాటు ఉప సర్పంచ్ లా పాత్ర ఎంతో ఉందన్నారు . అధికారులు ఉపసర్పంచ్ ల ను చిన్న చూపు చూడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు . గ్రామాల్లో సర్పంచులతో పాటు ఉపసర్పంచులు గ్రామ అభివృద్ధికి ప్రజలతో కలిసి పనిచేసినప్పటికీ అధికారులు మాత్రం అవార్డులకు పిలవకుండా చిన్నచూపు చూడడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు.